Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

దినపత్రిక

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 53 పేజీలు 8 వెల : 5 శనివారం 16 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

- ఏపికి పెట్టుబడుల వెల్లువ
- గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం
- గత ప్రభుత్వం ఏపి బ్రాండ్‌ను నాశనం చేసింది
- పదిలక్షల కోట్ల అప్పులతో ఏపిని దివాళా తీయించింది
- రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.
- 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం
- 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు

హామీలన్నీ అమలు చేస్తున్నాం

అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు

స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు






## విజయవాడ రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

**సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు**

విజయవాడ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- ఆయన భార్య అన్నా లేజినోవా దంపతులు హాజరయ్యారు. అలాగే ఐటీ-, విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌తోపాటు- పలువురు మంత్రులు పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు- వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. అతిథుల వద్దకు స్వయంగా వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు.

## తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమల: వారంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు పూర్తిగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతుంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోవడంతో భక్తులను ఆక్టోపస్ భవనం నుంచి తితిదే క్యూ లైన్లలోకి అనుమతిస్తోంది. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది అన్నప్రసాదాలు, నీరు, పాలు అందిస్తున్నారు.



# సూపర్ సిక్స్ .. సూపర్ హిట్



2వ

## మహిళలతోనే ఏదైనా సాధ్యం

- మహిళా సాధికారితకు బాబుపెద్దపీట
- చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా
- స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్



2వ

## ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం

- అదే వృధానీటిని వాడుకుంటే తప్పేంటి
- రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు

# శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్



హైదరాబాద్: శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.

2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ-డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు-న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ

గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ-ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ-లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ-అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

# సూపర్ సిక్స్ ..సూపర్ హిట్



విజయవాడ: 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం.. పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు-జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ- ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన



హైదరాబాద్:సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్రం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్య్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యాచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు

మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది.

# మహిళలతోనే ఏదైనా సాధ్యం

విజయవాడ: అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు.

మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ- ఏర్పాటు- చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ.. జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి.. ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ క్లియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు- పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

హైదరాబాద్: ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్,

బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

**ప్రమాదంలో పదిమంది దుర్మరణం**

కోల్‌కతా: స్వాతంత్య్ర దినోత్సవం రోజున విషాద ఘటన చోటు- చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు- చేసుకుంది. శుక్రవారం వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళ్తున్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇవా(శుక్రవారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు- చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతర్రాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత.. ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

# రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

## రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట: మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిఫ్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో

సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

ఉత్తేజిత దినపత్రిక



# మీ లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి..!



మనం గుండె, కిడ్నీ ఆరోగ్యంపై పెట్టిన శ్రద్ధ.. లివర్ ఆరోగ్యంపై అంతగా పెట్టం. లివర్ మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. లివర్.. మన శరీరంలో రెస్ట్ లేకుండా పనిచేస్తూనే ఉంటుంది. ఒకే సమయంలో ఎన్నెన్నో పనులను నిర్వహిస్తుంటుంది. కణజాలాలు, కండరాలు పనిచేయటానికి అవసరమైన శక్తిని అందించే గ్లూకోజు మోతాదులను నియంత్రణలో ఉండటంలో లివర్ కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో గ్లూకోజు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని గ్రహించి, తనలో స్టోర్ చేసుకుంటుంది. ఎప్పుడైనా గ్లూకోజు మోతాదులు పడిపోయినప్పుడు వెంటనే విడుదల చేస్తుంది. విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ బి12 వంటి పోషకాలను పెద్దమొత్తంలో నిల్వ చేసుకుంటుంది. తినే ఆహారం, వేసుకునే మందుల వాటిల్లో ఉండే విషతుల్యాలనూ కాలేయం ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేస్తుంది. మనదేశంలో ఏటా 3 లక్షల మంది లివర్ సమస్యల కారణంగా మరణిస్తున్నారు నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్‌ను ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. ఎలాంటి పండ్లు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



గ్రేప్ ఫ్రూట్.. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, గ్రేప్ ఫ్రూట్‌లో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీఆక్సిడెంట్‌లు ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీరాడికల్స్ నుంచి లివర్ కణాలను రక్షిస్తాయి, బ్యాక్టీరియా నుంచి లివర్‌ను రక్షిస్తాయి. ఫ్యాటీ లివర్ కారణంగా.. లివర్‌కు కలిగే నష్టాన్ని సరిచేయడానికి గ్రేప్ ఫ్రూట్ తోడ్పడుతుంది.



యాపిల్.. రోజుకొక ఒక యాపిల్ తింటే.. లివర్ సమస్యలను దూరం చేసుకోవచ్చు. యాపిల్స్‌లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌ను డిటాక్స్ చేస్తుంది, తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. యాపిల్‌లోని ఫైబర్.. లివర్ ఫ్యాట్‌ను కూడా తగ్గించడానికి తోడ్పడుతుంది. యాపిల్స్ జీర్ణక్రియ, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.





అవకాడో.. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వులు ఒక కవచంగా పనిచేసి, సంభావ్య నష్టం నుంచి లివర్‌ను రక్షిస్తాయి. మీ డైట్‌లో అవకాడోలో చేర్చుకుంటే.. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆస్టియోపోరోసిస్ ముప్పును నివారిస్తుంది.



బెర్రీస్.. స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్‌లు యాంటీఆక్సిడెంట్లు నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. హైపర్‌టెన్షన్, కొలెస్ట్రాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. బొప్పాయి.. బొప్పాయిలో విటమిన్లు, ఎంజైమ్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థకు మేలు చేస్తాయి. జీర్ణక్రియకు సహాయం చేయడం ద్వారా, బొప్పాయి లివర్‌పై పనిభారాన్ని తగ్గిస్తుంది. లివర్ మరింత సమర్థవంతంగా పనిచేయాడానికి సహాయపడుతుంది.

బ్లూబెర్రీస్.. బ్లూబెర్రీస్.. యాంటీఆక్సిడెంట్ల పవర్‌హౌస్. ఈ యాంటీఆక్సిడెంట్లు..లివర్ మంట, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి కీలకు పాత్ర పోషిస్తాయి. బ్లూబెర్రీస్ లివర్ ఫైబ్రోసిస్, ఫ్యాటీ లివర్‌ను కంట్రోల్‌లో ఉంచుతుందని పబ్‌మెడ్ సెంట్రల్‌లో ప్రచురించిన 2019 అధ్యయనంలో స్పష్టమైంది. ఇది లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

కివీ.. కివీ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాదు.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. దీనిలో అధికంగా ఉండే.. మినరల్స్, విటమిన్లు.. లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇందులో ఫ్యాటీ లివర్ వ్యాధులను ఎఫెక్టివ్‌గా నిరోధించే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి.

సిట్రస్ పండ్లు.. నారింజ, నిమ్మకాయలు, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. సిట్రస్ పండ్లలోని పోషకాలు లివర్ ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, లివర్‌ను డిటాక్స్ చేస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# ఈ డ్రింక్స్ తాగితే.. కళ్లు బాగా కనిపిస్తాయ్..!

సర్వేంద్రియానం నయనం ప్రధానం' అని పెద్దలు అంటుంటారు. కళ్లు మూసుకుని నడిస్తే.. పట్టుమని పది అడుగులు కూడా వేయలేం. నం ఏ పని చేయాలన్నా చూపు చాలా కీలకం. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, డిజిటల్‌స్ట్రీన్ల వాడకం ఎక్కువ అవ్వడం వంటి కారణాల వల్ల కంటికి అనేక చిక్కులు వస్తున్నాయి. చాలామందికి కంటి చూపు క్షీణిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని రక్షించడానికి, కంటి చూపును ప్రోత్సహించడానికి పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. మీ కంటి చూపును మెరుగుపరిచే.. హెల్తీ డ్రింక్స్‌గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఏబీసీ జ్యూస్.. ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌లతో చేసింది కనుక దీనికి 'ఏబీసీ' జ్యూస్‌అని పేరు. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకొని ఒక గ్లాసు ప్రతిరోజూ ఉదయాన్నే తీసుకోవాలి. క్యారెట్‌లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది, విటమిన్ ఏ మొత్తం కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరమైన పోషకం. బీట్‌రూట్‌లో లుటిన్, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ పోషకాలు మాక్యులర్, రెటీనా ఆరోగ్యానికి తోడ్పడతాయి. యాపిల్స్‌లో బయోఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి.





పాలకూర, కాలే, బ్రకోలీ.. పాలకూర, కాలే, బ్రకోలీలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌నుంచి కంటిని రక్షిస్తాయి, అంతేకాదు, కంటి ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. ఈ జ్యూస్‌లోని లుటీన్, జియాక్సంతిన్‌లు రెటీనాకు హాని కలిగించే.. బ్లూ లైట్‌నుంచి కంటిని రక్షిస్తాయి. పాలకూర, కాలే, బ్రకోలీతో చేసిన జ్యూస్‌తరచూ తాగితే.. మీ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



బెర్రీ స్మూతీ.. బెర్రీ స్మూతీ హెల్తీనే కాదు.. టేస్టీగా కూడా ఉంటుంది. బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అవి శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడటానికి సహాయపడతాయి, కంటిని ఫ్రీరాడికల్స్‌నుంచి రక్షిస్తాయి. వయస్సుతో, కంటిలోని అనేక భాగాలు క్షీణిస్తాయి. కానీ బెర్రీలు ఈ ప్రక్రియను నెమ్మదిస్తాయి, కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. రకరకాల బెర్రీలతో స్మూతీ తయారు చేసుకుని ఎంజాయ్‌చేయండి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్‌జ్యూస్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కంటిలోని రక్తనాళాలను బలంగా, స్థిరంగా ఉంచుతుంది. విటమిన్‌సి కంటిశుక్లం ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరెంజ్‌లో ఫోలేట్‌ఉంటుంది.. ఇది కడుపులో బిడ్డ దృష్టి అభివృద్ధి సమయంలో తోడ్పడుతుంది. గర్భిణులు రోజు ఉదయం పూట ఆరెంజ్‌జ్యూస్‌తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

కొబ్బరి నీళ్లు.. కొబ్బరి నీళ్లలో విటమిన్ సీ, మినరల్స్‌తో పాటు అమైనా యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి రక్షిత కణజాలాలను మెరుగుపరచడానికి సహాయపడతాయి. కొబ్బరి నీళ్లు రోజూ తాగితే.. రక్తనాళాలు, ఆప్టిక్ నరాలకు మంచి జరుగుతుంది.

నిమ్మరసం నీళ్లు.. లెమన్ జ్యూస్‌లోని ల్యూటిన్, జియాంత్సంతిన్ ఎక్కువ పాళ్లలో ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి రోజూ నిమ్మరసం నీళ్లు తాగండి.

# పిల్లలు మలబద్ధకంతో బాధపడుతుంటే..



పెద్దవాళ్లలోనే కాదు.. పిల్లల్లోనూ మలబద్ధకం సమస్య ఇబ్బంది పెడుతుంది. ఈ జనరేషన్ పిల్లల్లో డిజిటల్ స్క్రీన్‌లు వాడకం ఎక్కువ అవ్వడం, శారీరక శ్రమ తగ్గిపోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వంటి కారణాల వల్ల చిన్నారులలోనూ మలబద్ధకం సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. మీ చిన్నారు.. టాయిలెట్‌లో ఎక్కువసేపు కూర్చుంటే, మలం విసర్జించడంలో ఇబ్బంది పడుతుంటే.. వారు మలబద్ధకంతో బాధపడుతున్నట్లు అర్థం. పిల్లలలో వారానికి మూడు లేదా అంతకంటే తక్కువ ప్రేగు కదలికలు ఉంటే మలబద్ధకంతో బాధపడుతున్నారని గుర్తించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. చిన్నారులలో మలబద్ధకం సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని నిపుణులు చెబుతున్నారు.



డైటరీ ఫైబర్ పెంచండి.. మలబద్ధకం సమస్యకు చెక్ పెట్టడానికి డైటరీ ఫైబర్ ప్రభావవంతంగా పనిచేస్తాయి. మీ చిన్నారి డైట్‌లో డైట్‌రీ ఫైబర్ పుష్కలంగా ఉండే.. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు చేర్చండి. ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది, స్టూల్ మూవ్‌మెంట్‌ను సులభతరం చేస్తుంది. యాపిల్స్, బేరి, జామకాయ వంటి ఫైబర్-రిచ్ స్నాక్స్ ఇవ్వండి. పిల్లలు స్మూతీలను చాలా ఇష్టంగా తాగుతుంటారు. మీ చిన్నారికి ఫైబర్ రిచ్ స్మూతీలను ఇవ్వొచ్చు. అరటిపండ్లు, స్ట్రాబెర్రీలు, పెరుగు, చియా సీడ్స్ వేసి టేస్టీ.. టేస్టీ స్మూతీ రెడీ చేసి వారికి ఇవ్వండి.



హైడ్రేట్‌గా ఉంచండి.. సరిపడా నీళ్లు తాగకపోయినా.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. మీ చిన్నారి సరిపడా నీళ్లు తాగుతున్నాడో లేదో చూసుకోండి. రోజుకు కనీసం 6 కప్పుల నీళ్లు తాగేలా చూసుకోండి. శరీరం హైడ్రేట్‌గా ఉంటే.. స్టూల్ మృదువుగా అవుతుంది, దీంతో స్టూల్ మూవ్‌మెంట్ సులభంగా జరుగుతుంది. వారిని హైడ్రేట్‌గా ఉంచడానికి.. ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్‌లు, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఇవ్వొచ్చు.




ప్రోబయోటిక్స్ చేర్చండి.. ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి, గట్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ పిల్లలు మలబద్ధకంతో బాధపడుతుంటే.. ఆహారంలో ప్రోబయోటిక్స్ ఎక్కువగా ఉండే పెరుగు, మజ్జిగ, యోగర్ట్ ఎక్కువగా ఇవ్వండి. ప్రొబయోటిక్స్ పేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి, ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

రెగ్యూలర్ టాయిలెట్ రొటీన్‌ను అలవాటు చేయండి.. మీ చిన్నారికి.. రెగ్యూలర్ టాయిలెట్ రొటీన్‌ను అలవాటు చేయండి. ప్రతి రోజు ఒకే సమయంలో టాయిలెట్‌ని ఉపయోగించేలా చేయండి. మీ బిడ్డను రోజుకు కనీసం రెండుసార్లు 10 నిమిషాల పాటు టాయిలెట్‌లో కూర్చోబెట్టండి. వారు టాయిలెట్ సీటు వద్దకు ఫోన్‌లు, ఇతర ఆట బొమ్మలు తీసుకువెళ్లకుండా చూసుకోండి. ఈ రొటీన్ ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది.

గోరువెచ్చని నీరు తాగించండి.. ప్రతి రోజూ ఉదయం, మీ పిల్లలకు ఒక గ్లాసు గోరువెచ్చని నీరు ఇవ్వండి. అలాగే రాత్రిపూట 4 నానబెట్టిన ఎండు ద్రాక్ష ఇవ్వండి. వాళ్లు నిద్రపోయే ముందు ఆవు పాలలో నెయ్యి వేసి తాగించండి. . మలబద్ధకం కారణంగా వాళ్లు గ్యాస్, కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటే.. కడుపుపై ఇంగువ రాయండి. మీ చిన్నారి మలబద్ధకంతో బాధపడుతుంటే.. పచ్చి, వేయించిన ఆహారానికి బదులుగా.. ఉడికించిన ఆహారం ఇవ్వడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఉడికించిన ఆహారం త్వరాగ జీర్ణం అవుతాయి. వారి ఆహారంలో చక్కెర పరిమాణం తగ్గించండి. జంక్, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉంచండి.


# పిల్లలకు గాయాలైతే.. ఇంట్లోనే ట్రీట్మెంట్...



పిల్లలు ఆడుతు న్నప్పుడు, గెంతుతున్నప్పుడు పడిపోతూ ఉంటారు, దీంతో వాళ్లకు గాయాలు అవుతూ ఉంటాయి. ఇంట్లోనే పిల్లల గాయాలకు ఎలా ట్రీట్మెంట్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.


పిల్లలన్నాక అల్లరి చేయడం కామన్.. ఆ అల్లరిలో దెబ్బలు తగిలించుకోవడమూ మామూలే. అంతేకాదు, , సైకిల్ తొక్కేప్పుడు, పరిగెడుతున్నప్పుడు, గెంతుతున్నప్పుడూ కిందపడి దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు. దీంతో దెబ్బలు తగిలి రక్తకారడం, చర్మం కొట్టుకపోవడం, కందిపోవటం, చర్మం గీసుకుపోవటం చూస్తునే ఉంటాం. మరీ పెద్ద గాయాలేతై.. డాక్టర్ దగ్గరకు కచ్చితంగా తీసుకువెళ్లాలి. చిన్నగాయాలకు ఇంట్లోనే ట్రీట్మెంట్ చేయవచ్చు. పిల్లలకు గాయాలైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి చికిత్స అందించాలో ఈ స్టోరీలో చూద్దాం. పిల్లలకు తగిలిన గాయం తగిలే ముందు.. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. . లేకపోతే చేతులకు ఉన్న సూక్ష్మక్రిములు గాయానికి అంటుకుని.. ఇన్ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉంది.

గాయం నుంచి రక్తం కారటం ఆగకపోతే.. కాటన్‌తో అదిమి పట్టాలి. నెమ్మదిగా రక్తం కారటం ఆగుతుంది. చాలామంది గాయాన్ని శుభ్రం చేయకుండానే, దానిపై హైడ్రోజన్ పెరాక్సైడ్ గానీ స్పిరిట్ గానీ వేస్తూ ఉంటారు. ఇలా చేస్తే.. గాయం త్వరగా మానదు. గాయం నుంచి రక్తం కారటం ఆగిన తర్వాత.. శుభ్రమైన నీటితో కడగాలి. ఆ తర్వాత.. హైడ్రోజన్ పెరాక్సైడ్ గానీ స్పిరిట్ వేసి, యాంటీబయాటిక్ క్రీమ్ రాయాలి. ఆ తర్వాత.. గాయాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. ఆ తర్వాత.. ఇన్‌ఫెక్షన్ తలెత్తకుండా చేస్తుంది. గాయం మీద బ్యాండేజీ గుడ్డతో కట్టు కట్టాలి. బ్యాండేజీని రోజూ మార్చి, కొత్తది కట్టాలి. ప్రతిసారీ గాయాన్ని శుభ్రం చేసి యాంటీబయాటిక్ క్రీమ్ రాయాలి. చెక్కు కట్టేంతవరకూ గాయం మీద నేరుగా కొబ్బరి నూనె వంటివేవీ రాయొద్దు.



చెక్కు కట్టిన తర్వాత అక్కడ దురద పెడుతుంటుంది. దీంతో గోకటానికి, చెక్కును తీయటానికి పిల్లలు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి పనులు చేయకుండా చూసుకోవాలి.

గాయం మరీ పెద్దగా, లోతుగా అయినట్టయితే డాక్టర్‌ను సంప్రదించటం మంచిది. ఎందుకంటే కొన్నిసార్లు కుట్లు వేయాల్సి రావొచ్చు. యాంటీబయాటిక్ మాత్రలు అవసరపడొచ్చు.



చాలాసార్లు.. పిల్లలకు గాయాలు అయినప్పుడు చర్మం కందిపోయి నల్లగా, నీలంగా మారుతుంది. అలాంటి సందర్భాల్లో కందిన ప్రాంతంలో ఐస్ ప్యాక్ పెట్టాలి. ఐస్ ముక్కలను న్యాప్‌కిన్ లేదా తువ్వాలులో చుట్టి కందిన చోట 15-20 నిమిషాల సేపు పెట్టి ఉంచాలి. గాయం తగిలని రోజు.. నాలుగైదు సార్లు ఇలా చేస్తే వాపు తగ్గుతుంది. నొప్పి కూడా తగ్గిస్తుంది. గాయం అయిన మరుసటి రోజు.. వేడి నీళ్లతో కాపడం పెట్టండి. ఇలా చేస్తే.. చర్మం నార్మల్ అవుతుంది.

# పిల్లలు మాట వినకపోతే..



కొన్నిసార్లు పిలల్లు మాట వినరు. అలాంటప్పుడు వారిని తిట్టడం కొట్టడం లాంటివి చేయకుండా కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. ఇలాంటి వాటి వల్ల పిల్లలు చాలా వరకూ మీ మాట వింటారు. పిల్లలు మన మాట వినాలంటే మనకి కొద్దిగా ఓపిక అవసరం. వారు మాట వినకపోతే కోపం రావడం సహజం. అయితే, దానిని పిల్లలపై రుద్దకూడదు. దీంతో వారు ఇంకా మొండిగా మారే అవకాశం ఉంది. కళ్ళు చూస్తూ.. పిల్లలకి ఏదైనా చెబుతున్నప్పుడు వారి కళ్ళు చూస్తూ మాట్లాడాలి. అలా చేస్తేనే వారికి అది ఇంపార్టెన్స్ అని అర్థమవుతుంది.

వారిని చక్కగా పిలవండి. ఎంత ప్రేమగా పిలిస్తే వారు మీ దగ్గరికి వస్తారు. అంతేకానీ, కోపంగా పిలవకూడదు. అలా చేయొద్దు, ఇలా చేయొద్దు అని ఆంక్షలు పెట్టే బదులు.. వారికి అలా చేస్తే ఏమవుతుందో సర్ది చెప్పాలి. అప్పుడు వారు మీ మాట వింటారు. ఏదైనా ఎంచుకునేటప్పుడు వారికి అవకాశం ఇవ్వాలి. వారికి ఛాన్స్ ఇవ్వండి. ఏది కావాలో అది తీసుకోమని చెప్పండి. దీంతో వారికి కూడా ఛాన్స్ ఇచ్చారని అర్థమవుతుంది.

మెచ్చుకోవడం.. అదే విధంగా వారు ఏదైనా పనిచేసినప్పుడు వారిని మెచ్చుకోండి. దీని వల్ల వారికి ఓ రకమైన ఎంకరేజింగ్ ఉండి వారు మరిన్ని మంచి పనులు చేసేందుకు హెల్ప్ చేస్తాయి.

అప్పుడప్పుడు కోపం.. అదే విధంగా వారు మరి మొండిగా ఉన్నప్పుడు చిన్న చిన్న శిక్షలు వేయాలి. దీంతో వారికి శారీరకంగా, మానసికంగా ఉండొద్దు. అవి కూడా వారికి ఏదో యాక్టివిటీగా ఉండాలి. బొమ్మలు గీయడం లాంటివి చెప్పాలి.

మీరు కూడా అలానే.. వారు సరిగ్గా ఉండాలంటే ముందుగా మీ ప్రవర్తన సరిగ్గా ఉండాలి. ఎందుకంటే వారే మీకు రోల్ మోడల్స్ కాబట్టి. అందుకే వారికి మీరు ఏమైనా చెప్పినప్పుడు వాటిని మీరు ఫాలో అవ్వడం నేర్చుకోండి. కచ్చితంగా వారు కూడా మిమ్మల్ని చూసి నేర్చుకుంటారు.

కారణాలు తెలుసుకోవడం.. వారు మాట వినకపోతే కారణం ఏంటో కనుక్కుని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేయాలి. ఈ టిప్స్ ఫాలో అయితే వారు కచ్చితంగా మీ మాట వింటారు. ఇలా మెల్లిగా ఒక్కొక్కటి చెప్పి వారు మీ మాట వినేలా చేయండి. అంతేకానీ, కోప్పడి, చిరాకు పడితే వారు ఇంకా మొండిగా మారతారు. కోప్పడొద్దు. నెమ్మదిగా వారికి అర్థమయ్యేలా చెప్పండి. ఏదైనా బాగా చేస్తే మెచ్చుకోవడం, గిఫ్ట్ ఇవ్వడం వంటివి చేయండి. ఇతరుల ముందు అస్సలు వారిని తక్కువగా చేసి మాట్లాడడం వేరేవారితో పోల్చడం చేయొద్దు.

ఉత్తేజిత దినపత్రిక

# ఎంతో మంది త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం ఏపీఎస్ఆర్టీసీ డిపో

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి





ఎమ్మిగనూరు ఆగస్టు 15 శుక్రవారం ఘనంగా పంద్రాగస్టు వేడుకలు పాల్గొన్న ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ సి మదిలేటి నాయుడు ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం శ్రీ మద్దిలేటి నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా స్థానిక ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపోలో డిపో మేనేజర్పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డి ఎం. గారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయో ధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం తలపెట్టిన శ్రీ శక్తి కార్యక్రమాన్ని సక్సెస్ చేయాల్సిన బాధ్యత ఏపీఎస్ఆర్టీసీలు పనిచేస్తున్న ప్రతి ఒక్కరిపై ఉందని ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ శ్రీ శక్తి పథకాన్ని ఆవిష్కరిస్తారని తర్వాత ఎమ్మిగనూరు పట్టణం నందు శాసనసభ్యులు డాక్టర్ బి వి జయనాగేశ్వర్ రెడ్డి అదియే కాకుండా మన డిపో పరిధిలోని కోడుమూరు నియోజకవర్గంలో అక్కడి శాసనసభ్యులు దస్తగిరి గారితో మరియు మంత్రాలయం పాయింట్లు కూడా ఈ శ్రీ శక్తి ప్రోగ్రాం ని ఎమ్మెల్సీ ఎంటి నాయుడు గారితో సాయంత్రం 5 గంటలకు ప్రారంభిస్తామని డిపో మేనేజర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్ద్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తక్ అహ్మద్, ఈ యు కార్యదర్శి ఎమ్మెస్ వాసులు, ఎల్లప్ప, ఆంజనేయులు, నారాయణ,గంగన్న, తదితరులు ప్రసంగించారు. కండక్టర్ అయ్యమ్మ పాట పాడి కార్యక్రమాన్ని ముగించారు

## శిరీషాల గెలవప్ప పార్థివ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బుట్టా శివ నీలకం



కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలోని 34 వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిరీషాల గెలవప్ప అనారోగ్యంతో నిన్న మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొని గెలివప్ప పార్థివ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చిన పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,పాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రాజశేఖర్,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్, నియోజవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు సోమేశ్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయబజారి,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,మాజీ కౌన్సిలర్ మధుబాబు, చేనేత మల్లికార్జున, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కార్యదర్శి గౌరవ మహబూబ్ బాషా, పట్టణ బీసీ సెల్ నాయకులు వడ్డే వీరేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు రఘువీర్, ఇబ్రహీం,అల్తాఫ్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## బుట్టా శివ నీలకంఠ గారికి రాఖీ కట్టిన మహిళ నాయకులు శ్రీ లతా రెడ్డిగారు,సావిత్రమ్మ



కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఆగస్టు 15 శుక్రవారం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారికి ఎమ్మిగనూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీలతా రెడ్డి గారు, జిల్లా అంగనవాడి విభాగం నాయకురాలు సావిత్రమ్మ రాఖీ కట్టారురాఖీలు కట్టిన ఆడపడుచులకు బుట్టా శివ నీలకంఠ శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు.

# స్వాతంత్రం సిద్ధించిందని భ్రమలో బతుకుతున్న దళిత ప్రజలు మరియు బడుగు బలహీన వర్గాలు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు



యావత్ భారతదేశం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు దళిత ప్రజానీకానికి స్వతంత్రం వచ్చిందని భ్రమలో ఉన్నారు తప్ప నిజమైన స్వాతంత్రం రాలేదని దళిత సంఘాల నాయకులు మాల మహానాడు నరసప్ప, గడ్డం నాగేంద్ర, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని స్థానిక ఎన్నపి గెస్ట్ హౌస్ ఆవరణంలో మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నప్పటికీ 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళితులు విద్య, వైద్యం,అభివృద్ధి రంగాలలో నేటికి వెనక పడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే భారతదేశంలోని పాలకవర్గం మరియు అధికారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయకపోవడమే ఇందుకు కారణమని అన్నారు ఇంకా గ్రామాలలో నేటికీ దళితులు వివక్షను అనుభవిస్తూ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ప్రజాస్వామ్యంలో బడుగు బలహీన వర్గాలకు మరియు దళితులకు నిజమైన స్వాతంత్రం రాలేదని అందుకే ఆగస్టు 15ని బ్లాక్ డే గా వారు వర్ణిస్తూ బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొంది భారతదేశ ప్రజలకు
స్వాతంత్రం వచ్చింది అయితే బడుగు బలహీన వర్గాలకు మరియు దళితులకు కుల నిర్మూలనజరిగి దళితులపై దాడులు ఆగినప్పుడు మాత్రమే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో ఏపీ ఎమ్మార్పీఎస్
జిల్లా నాయకుడు గుండు పోగుల నేపాల్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రసన్నకుమార్ పుట్టపాశం మారెప్ప మరియు కలుగొట్ల యేసు రాజు లు పాల్గొన్నారు

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనిర్వహణ




తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 15 :

తిరుపతి ఘనంగా నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌ. రాష్ట్ర దేవదయా శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తారకరామ స్టేడియం నందు నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఉదయం 9.00 గంటలకు మైదానానికి చేరుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వేంకటేశ్వర్, జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజులతో కలిసి త్రివర్ణ పథాకావిష్కరణ చేసి జండా వందనం చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణ శకటంలో మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి, శాంతి కపోతాలను ఎగురవేశారు. జిల్లా ప్రగతి వివరాలను జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాల కార్యక్రమాల సంక్షిప్త సమాచారాన్ని ప్రజల ముందు ఉంచారు. అనంతరం పరిశ్రమలు , ఏపీఐఐసీ,వ్యవసాయం, ఉద్యానవనం , ఏపీఎంఐపి ,డీఆర్డీఏ, మెప్మా, పురపాలక సంస్థ, పర్యాటకం,అగ్నిమాపక శాఖ, %NREDCAP%, విద్యాశాఖ (డీఈఓ),DWMA శాఖలచే నిర్వహించిన వివిధ శకటాలు కనువిందు చేశాయి. అందులో తిరుపతి నగరపాలక సంస్థ ఏర్పాటుచేసిన శకటానికి మొదటి బహుమతి, డిఆర్డిఏ మెప్మా సంయుక్తంగా ప్రదర్శించిన శకటానికి రెండవ బహుమతి,అగ్రికల్చర్ వారు ప్రదర్శించిన శకటానికి మూడవ బహుమతి లభించింది. జిల్లా పంచాయతీ, ఏపీఎస్పీడీసీఎల్ శాఖ లచే స్వర్ణ నారావారిపల్లెకి సంబంధించి ప్రదర్శించిన శకటానికి గాను స్పెషల్ జ్యూరీ అవార్డును అందించారు. అనంతరం పోలీసు జాగిలాలు అతిథులకు పుష్పగుచ్ఛం అందించి వందనం చేశాయి. విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అందులో మొదటి బహుమతి జెండా విశిష్టత జై జవాన్ జై కిసాన్ గురించి నృత్య ప్రదర్శన చేసినందులకు గాను అక్షర్ దామ్ స్కూల్ చంద్రగిరి వారికి, రెండవ బహుమతి ఎస్ జి ఎస్ స్కూల్ తిరుపతి వారికి,మూడో బహుమతి ఎస్ఓఎస్ స్కూల్ ఏర్పేడు వారికి అందించడం జరిగినది. అనంతరం వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. డాగ్ షోకు ప్రత్యేక బహుమతి దక్కింది. పశుసంవర్ధక శాఖ స్టాల్ కు మొదటి బహుమతి,డ్వామా శాఖ స్టాల్ కు రెండవ బహుమతి, ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన స్టాల్ కు మూడవ బహుమతి దక్కింది. ఈ సందర్భంగా డీఆర్డీఏ-సెర్ప్ మరియు డీఆర్డీఏ - మెప్మా శాఖల ద్వారా పలు పథకాల కింద లబ్ధిదారులకు మెగా చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అందజేశారు. డీఆర్డీఏ-సెర్ప్ ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 410 సంఘాలకు చెందిన 38,090 మందికి రూ. 700.64 కోట్ల రుణాలు మంజూరు, స్త్రీనిధి పథకం కింద 2,990 సంఘాలకు చెందిన 14,934 మందికి రూ. 103.10 కోట్ల రుణాలు మంజూరు, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారుల ప్రోత్సాహ పథకం కింద 2,006 మందికి రూ. 31.00 కోట్లు, ఉన్నతి పథకం కింద 282 మందికి రూ. 2.24 కోట్లు, గుడ్ల బండ్లు పంపిణీ పథకం కింద 10 మందికి రూ. 5.00 కోట్లు మంజూరు. మొత్తం 3,400 సంఘాలకు చెందిన 55,322 మందికి రూ. 841.98 కోట్లు మంజూరు,డీఆర్డీఏ-మెప్మా ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 1,146 సంఘాలకు చెందిన 11,460 మందికి రూ. 181.34 కోట్ల రుణాలు చేయబడింది. మొత్తంగా, ఈ రెండు విభాగాల ద్వారా కలిపి 4,546 సంఘాలకు చెందిన 66,782 మందికి రూ. 1,023.32 కోట్ల మెగా చెక్కులను అందజేశారు. అనంతరం పోలీస్, %DWMA%, నైపుణ్య అభివృద్ధి,పట్టు పరిశ్రమ, చేనేత ,అటవీ,పశుసంవర్ధక, ఏడి, పట్టుపరిశ్రమ,%×జణూ% ,మత్స్య శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వేంకటేశ్వర్, జిల్లా ఎస్ .పి హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారాపురెడ్డి మౌర్యలతో కలిసి సందర్శించారు. చివరగా జాతీయ గీతాలాపనతో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకార్యక్రమాలు ముగిసాయి.

# శ్రీశైలదేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఉత్తేజిత( శ్రీశైలం ప్రతినిధి)



ఆగస్టు 15వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో. 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలువురు శాఖాధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది, శివసేవకులు, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయభవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో ముందుగా ఆలయసంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించ బడింది. తరువాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పమాల అర్పించబడింది. అనంతరం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది, పతాకవందనం చేశారు. తరువాత కార్యనిర్వహణాధికారి జాతీయపతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది.
అనంతరం కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ ఎందరో దేశభక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు.
ఇంకా వారు తమ ప్రసంగంలో గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని తెలియజెప్పారు. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతోందని, భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాలు కల్పించాల్సి అవసరం ఉందన్నారు, భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు దేవస్థానం తగు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను
చేపట్టడంతో పాటు, క్షేత్రాన్ని అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. క్షేత్రాభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. సిబ్బంది అందరు కూడా క్షేత్రాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషించాలన్నారు.
ఈ ప్రసంగంలో వారు దేవస్థానంలోని ఆయా విభాగాలు గత సంవత్సరకాలంగా సాధించిన ప్రగతిని కూడా వివరించారు.
కాగా కార్యక్రమములో భాగంగా పతావిష్కరణ తరువాత శ్రీ సాయిలిక్షిత్రశ్రీ, విక్షితా శ్రీ నృత్య కళాశాల, నందికొట్కూరు వారు దేశభక్తి గేయాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.

# ప్రజాసేవకై ఉత్తమ పురస్కారాలు



**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజలకు ఉత్తమమైన సేవలందించిన పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ కు, జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున లు జిల్లా అధికారులు మరియు జిల్లా మంత్రి చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం రోజున కర్నూలు నందు 79వ పంద్రాగస్టు వేడుకలలో భాగంగా ఉత్తమ సిఐ గా పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్ కు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎన్.సి మల్లికార్జున కు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్తికొండ సర్కిల్ పరిధిలోని గల పోలీస్ అధికారులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ పులి శేఖర్ గౌడ్,ఎస్సై మల్లికార్జున లు మాట్లాడుతూ అందరు సహకారంతోనే ఈ అవార్డులు తమకు లభించాయని, తోటి పోలీస్ అధికారులకు, పాత్రికేయులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# స్వాతంత్ర్య దినోత్సవ వేళ రిపబ్లిక్ డే నంటూ పోస్టర్లు

**బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి:**

బేతంచెర్ల పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం వేళ రిపబ్లిక్ డే అంటూ పోస్టర్ ను స్థానిక కోటపేట లో ఉన్న బేతంచెర్ల ముఖ ద్వారపు కోటకు అంటించడం తో పట్టణ,మండల ప్రజలు ముక్కున వెలేసుకుంటూ, విస్మయానికి గురయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి కూడా తేడా తెలియని కొంత మంది మున్సిపల్,సచివాలయ సిబ్బంది ఉండటం బేతంచెర్ల పట్టణ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమంటూ ఆగ్రహానికి గురైవుతున్నారు. దాదాపుగా 200 సంవత్సరాల పాటు భారతదేశ పౌరుల శారీరక శ్రమ,దేశ సంపదను దోచుకుంటూ బ్రిటిషర్లు చేస్తున్న అరాచకాలను ఎదురొడ్డి, ఎంతో మంది అమరులై,స్వాతంత్ర్య సమరయోధుల వీరోచిత పోరాటాల ఫలితంగా బ్రిటిషర్లు



పారిపోయి,స్వేచ్ఛా వాయువును పీల్చుకున్న రోజునే ఆగస్టు 15 లేదా స్వాతంత్ర్య దినోత్సవం అంటారు. స్వాతంత్ర్య దినోత్సవం అనంతరం దేశ ప్రజల ప్రజాస్వామ్య పరిపాలన కోసం రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు రచించి అమలు పరుచుకున్న రోజు జనవరి 26 లేదా గణతంత్ర దినోత్సవమని,మన స్వదేశం లో పుట్టిన ఏ చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని,ఇంత చిన్న విషయం మరిచి నిర్లక్ష్యం గా వ్యవహరించిన మున్సిపల్,సచివాలయం సిబ్బంది పై పట్టణ ప్రజలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. పట్టణంలో ఇలాంటి సంబంధం లేని పోస్టర్ల తో పాటూ,వీధి కుక్కల దాడి లో ఒక బాబు చనిపోవటం, మరలా అదే రీతిలో చిన్న పిల్లలపై కుక్కలు దాడి చేస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా సంబంధిత ఉన్నతాధికారి తాను పర్యవేక్షించాల్సిన భాధ్యతల్ని గాలికొదిలేసి , నిద్ర మత్తు వదలకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతు న్నాయని పట్టణ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఏదేమైనప్పటికి జాతీయ పండగలు కూడా తెలియకుండా తప్పుడు పోస్టర్లు అంటించిన వ్యక్తులపై సంబంధింత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలోతాసిల్దార్ నాగమణి,ఎంపీడీవో కార్యాలయంలోఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,ఎంపీడీవో ఫజల్ రహి మాన్,విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి సోమశేఖర్,పోలీస్ స్టేషన్లో సిఐ వెంకటేశ్వరరావు,ఎస్సై రమేష్ బాబు,నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,కమిషనర్ హరిప్రసాద్,ఆయా కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల సేవలను రాజ్యాంగ అమలు గురించి వారు చేసిన సేవలను గురించి కొనియాడారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు,బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి చైర్మన్,కౌన్సిలర్స్ కమిషనర్ ల చేతుల మీదుగా సత్కరించి ప్రోత్సహ పత్రాలను అందజేశారు. అలాగే వివిధ గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోసూపర్డెంట్ దస్తగిరి,డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

**పులివెందుల,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలే దీనికి సాక్ష్యం.మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, దీనికి పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీ ఉప ఎన్నికలే సాక్ష్యమని పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి అన్నారు. శుక్రవారం రోజున తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏవిధంగా తయారు అయిందో నిన్న ప్రత్యక్షంగా ఒంటిమిట్ట,పులివెందుల ఎన్నికలు ఉదాహరణని, ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అని ఎలక్షన్ కమిషన్ పోలీసులు ఎలక్షన్ ను వన్ సైడ్ చేశారని వైసీపీ నాయకుల్ని అడ్డుకొని నారా లోకేష్ డైరెక్షన్లో ఎన్నికల జరిగాయని,సాక్షాత్తు ఎమ్మెల్సీ అయిన రమేష్ యాదవ్ పై దాడి చేశారని వైసిపి నాయకులు ఎక్కడా తిరగకూడదని సాక్షాత్తు పోలీసుల ఓటు వేయకుండా అడ్డుకున్నారు అని వాపోయారు. మా ఓటు వేయనీకుండా పోలీసులు అడ్డుకున్నారని సాక్షాత్తు మహిళలు చెప్పడం మనందరం చూసామని ఆమె తెలియజేశారు. ప్రజాక్షేత్రంలో గెలవటం, ఓడడం సహజమని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగలేదని తెలియజేశారు. ఏజెంట్లు కూర్చున్న వారిని మంత్రి సమక్షంలోని దాడి చేయడం,ప్రజలను ఓటు వేయకుండా భయభ్రాంతులకు గురి చేయడం మనమందరం చూసామని,రాబోయే రోజుల్లో ప్రజల తగిన గుణపాఠం చెప్తారని ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్, కారం భాస్కర్ రెడ్డి,ఎంపీటీసీ ఎర్ర నాగప్ప,శ్రీరంగడు,నారాయణ నాయక్, గుంత రఘు,గోవిందరాజులు,తదితర వైయస్సార్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**బాల్ బ్యాడ్మింటన్‌లో ఐదుగురు రాష్ట్రస్థాయికి ఎంపిక**

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



ఆగస్టు 15వ తేదీన నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పాములపాడు రాష్ట్రస్థాయి క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపికనంద్యాల జిల్లాలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ఆదర్శ పాఠశాల, పాములపాడు విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమైన విషయంగా పేర్కొనవచ్చు.

ఈ పోటీల్లో ఐదు మంది విద్యార్థులు %-% పూజ, వైష్ణవి, సానియా, సబియా, చరణ్ రాజు %-% అద్భుతంగా రాణించి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు. వారి ఈ విజయానికి ముఖ్య కారణం వారి కృషి, పట్టుదలతో పాటు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా పాఠశాల అసెంబ్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గౌరవనీయ ప్రిన్సిపాల్ శ్రీ నాగ రవీంద్ర గారు విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయాన్ని మన పాఠశాల గౌరవంగా పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా సన్నద్ధం చేసిన ఫిజికల్ డైరెక్టర్ సాయి కృష్ణ గారు ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు తదుపరి రాష్ట్రస్థాయి పోటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులుజిఆదర్శ పాఠశాల, పాములపాడు.

## ఆశా కార్యకర్తలకు ఘన సన్మానం




**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 15**

సి.బెళగల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కర్నూలు జిల్లా ఉత్తమ వైద్యులుగా డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి ఎన్నుకోవడం పట్ల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 305 ప్రసవాలు జరిగాయని తెలిపారు. అందుకు సహకరించిన ఆశా కార్యకర్తలు ఉషారాణి, సుధారాణి, లక్ష్మీదేవి, రేణుకమ్మ, స్టాఫ్ నర్స్ వెంకటేశ్వరమ్మ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక కేంద్రం వైద్యులు, ఆశా కార్యకర్తలు,. ఎంఎల్హెచ్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు లో ఎమ్మెల్యే గిత్త జయసూర్య

## స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించారు.

## హామీలను నెరవేర్చిన ఘనత కూటమిదే.

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య. సూపర్ సిక్స్ - సూపర్ హిట్

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి**



ఆగస్టు 15: ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ఏపీలో మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచితబస్సు ప్రయాణం పథకాన్ని నందికొట్కూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ లో ఎమ్మెల్యే గిత్త జయసూర్య శుక్రవారం ప్రారంభించారు. అనంతరం నందికొట్కూరు నుండి కర్నూలు సి క్యాంపు వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులో మహిళలతో ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు నాయుడు నెరవేర్చారన్నారు. మహిళా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ఉచిత గ్యాస్, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీడీపీ కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది, మహిళా లు పాల్గొన్నారు.

## ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ
చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డి కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే
ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది.
అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి.

## రెపరెపలాడిన మువ్వెన్నల జెండా





**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**


సి.బెళగల్ మండలంలోని ఊరూరా 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగల జరుపుకున్నారు. దేశభక్తి ఉప్పొంగేలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ , ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ జెండా ఎగరవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, త్యాగాలను అధికారులు, వక్తలు కొనియాడారు. దేశభక్తి గేయాలు హోరెత్తాయి. పాఠశాలల్లో మహనీయుల వేషదారుల్లో చిన్నారులు అలరించారు. సి.బెళగల్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు, మండల రెవెన్యూ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పరమేష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బొంతల మునెప్ప, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు, సర్పంచ్ పాండురంగన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం రమేష్, గ్రంథాలయ కార్యాలయం వద్ద లైబ్రేరియన్ రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**జాతీయ జెండా ఊరేగింపు:**

సి.బెళగల్ మండలంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 50 మీటర్ల పొడవు 8 అడుగుల జాతీయ జెండాను అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి బస్టాండ్ ఆవరణ వరకు పాఠశాల విద్యార్థులతో కలిసి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నన్న బాష, ఎస్సై పరమేష్ నాయక్,మండల కన్వీనర్ చంద్రశేఖర్, అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, ఎంపీటీసీ సభ్యుడు ఈరన్న గౌడ్, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం రోజు హాలిడేనంట ...!

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 15**




-: దేశ వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుంటుంటే నంద్యాల జిల్లా నందికొట్కూర్ మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ సెంటర్ వైద్యురాలు దివ్య మాకు పబ్లిక్ హాలిడే అంటూ జాతీయ జెండా ఎగరవేయకపోవడం, పట్టణం లో చర్చనీయమైంది . సిబ్బంది సైతం హెల్త్ సెంటర్ తాళాలు తెరవకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమంటూ విమర్శలు వెలువెత్తు తున్నాయి. దీంతో జాతీయ పతాకానికి అవమానం జరిగినట్లు అక్కడ ఉన్న కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేళ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో గల అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది నిర్వాహకంతో జాతి జెండా ఎగరలేదు. ఈ విషయమై అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలను ఫోన్లో వివరణ కోరగా మాకు పబ్లిక్ హాలిడే అని చెప్పడం విశేషం . ఉదయం ఆశా వర్కర్లు ,స్థానిక కౌన్సిలర్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో హాజరు కావడానికి వెళ్లగా హెల్త్ సెంటర్ సిబ్బంది తాళం తీయకపోవడంతో వారు అక్కడినుంచి వెనుతిరిగి పోయారు. విషయం తెలుసుకున్న పాత్రికేయులు అక్కడికి వెళ్లి విచారణ చేయగా హెల్త్ సిబ్బందికి జెండా ఎగరవేయడం రాదని తాళం వేసి వెళ్లినట్లు సమాచారం. అంతేకాక వర్షం పడడంతో హెల్త్ సెంటర్ కు రాలేదని ఓ కంప్యూటర్ ఆపరేటర్ పాత్రికేయులకు చెప్పడం గమనార్హం.

**హెల్త్ సెంటర్ వైద్యురాలు సమాధానం**

**హెల్త్ సెంటర్ లో ఎగరని జాతీయ జెండా..**

**వర్షం సాకుతో వైద్య సిబ్బంది డుమ్మా.**

**హెల్త్ సెంటర్ తెరుచుకొని తాళాలు.**

**వెనుదిరిగిన పట్టణ కౌన్సిలర్లు.**



# టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు



**తెలంగాణ:** ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ పరిధిలోని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకను ప్రకటించింది. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు రూ. 10,000 చొప్పున నగదు బహుమతి అందించనున్నారు. ప్రతి జిల్లాలో నలుగురు పదో తరగతి విద్యార్థులకు, నలుగురు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ ప్రోత్సాహకం లభిస్తుంది. ఈ విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సత్కరించి, ప్రశంసాపత్రం అందజేస్తారు.

పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక ప్రకటించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు డాక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. టెన్త్, ఇంటర్ ఎగ్జామ్స్‌లో జిల్లా టాపర్లుగా నిలిచిన

## స్వాతంత్ర్య దినోత్సవ కానుక..

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించనున్నారు. ప్రతి జిల్లాలో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు, ఇంటర్మీడియట్‌లో టాపర్లుగా నిలిచిన ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున నగదు బహుమతిని అందజేయనున్నారు.

అంటే, ప్రతి జిల్లాలో మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు ఈ నగదు ప్రోత్సాహకాన్ని పొందుతారు. ఈ విద్యార్థులకు ఆయా జిల్లాల్లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సత్కరించి ప్రశంసాపత్రాలతో పాటు నగదు బహుమతిని అందజేయనున్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నడిచే మోడల్ స్కూళ్లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, జనరల్ గురుకులాల్లో ఇంటర్ విద్య చదివే విద్యార్థులను మాత్రమే ఈ నగదు బహుమతులకు పరిగణనలోకి తీసుకుంటారు. ఈ విద్యాసంస్థల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థుల జాబితాను సిద్ధం చేసి ఈ సత్కార కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ విధంగా, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా నాణ్యమైన విద్య పట్ల మరింత ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గురుకులాలు, వసతి గృహాల కోడిగుడ్ల టెండర్లలో రూ. 600 కోట్ల అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపణలను సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు.

జగిత్యాలలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తమ ప్రభుత్వం పారదర్శకంగా, జవాబు దారీతనంతో పనిచేస్తోందన్నారు. ప్రతిపక్షాలు దీన్ని జీర్ణించు కోలేకపోతున్నాయ ని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురుకు లాలు, వసతి గృహాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి ఆరోపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు అల్యూమినియం పాత్రల్లో వండిన ఆహారం వల్ల ఆరోగ్యం దెబ్బతింటు ందని గుర్తించి.. వాటి స్థానంలో స్టీల్ పాత్రల కొనుగోలుకు రూ. 7 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అలర్ట్..

**తెలంగాణ:** రాష్ట్రంలో సొంతిల్లు లేని పేద వారి కోసం రేవంత్ సర్కార్ ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తోంది. అర్హులైన వారిన ఎంపిక చేసి వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోంది. ఇల్లు కట్టుకోవడానికి జాగా లేని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయిస్తుంది. ఇప్పటికే తొలి విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. ఇప్పుడు రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేసే పనిలో ఉన్నారు. ఇంటి నిర్మాణం వివిధ దశలకు అనుకూల ంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుంది. అయితే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు ఆగిపోయాయి. వారికి ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. రెండు రోజులు అవకాశం ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు నిలిచిపోయాయి. లబ్ధిదారులు బ్యాంక్ ఖాతా నంబర్లకు ఆధార్ లింక్ లేకపోవడం, రెండు కార్డుల్లో వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యల కారణంగా తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో సుమారు 30 శాతం మందికి చెల్లింపులు ఆగిపోయాయి. వీరికోసం ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ లబ్ధిదారులు వారి ఆధార్ కార్డుల్లో తప్పులు ఉంటే సరిదిద్దుకు నేందుకు చివరి అవకాశం ఇచ్చింది. ఈమేరకు హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్ తాజాగా దీని గురించి కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇకపై డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) ద్వారా చెల్లింపులు జరుగుతాయని అధికారులు తెలిపారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ), ఏపీబీఎస్ (ఆధార్ పేమెంట్ బ్రిడ్జి సిస్టం) ద్వారా డబ్బులు చెల్లిస్తారు. దీంతో లబ్ధిదారుల జాబితాలో.. ఆధార్ కార్డుల్లో తప్పులున్న వారి వివరాలను సేకరించి సరిచేయాలని కలెక్టర్లకు వీపీ గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు. పేర్లు, ఆధార్ నంబర్లను అప్డేట్ చేయాలని చెప్పారు. దీని కోసం ఆధార్ హెల్ప్ లైన్ నంబర్లు, సిబ్బంది సహాయం తీసుకోవాలని తెలిపారు.

పేర్ల మార్పు కోసం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు రెండు రోజుల సమయం ఇచ్చారు. "ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లలో పేర్లు మార్చుకునేందుకు రెండు రోజుల పాటు అవకాశం ఇచ్చామని వీపీ గౌతమ్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత పంచాయతీ సెక్రటరీ, వార్డ్ ఆఫీసర్ లాగిన్లో కొత్త వివరాలు కనిపిస్తాయని, ఆ తర్వాత లబ్ధిదారులు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం సులభమవుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.

## రాచకొండ పోలీసుల వినూత్న కార్యక్రమం..

**హైదరాబాద్:** ఈమధ్య కాలంలో వృద్ధులపై వేధింపులు విపరీతంగా పెరుగుతున్నాయి. కన్నబిడ్డలే వారిని పట్టించుకోకుండా.. చిత్ర హింసలకు గురి చేస్తోన్న సంఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. ఇక దొంగలు, సైబర్ నేరగా ళ్లు వృద్ధులను టార్గెట్ చేసుకుని.. బురిడీ కొట్టించి అందినకాడికి దండుకుంటున్నారు. పిల్లలు విదేశాల్లో ఉండటమో లేక ఇతర కారణాల వల్లనో ఒంటరిగా ఉండే వృద్ధులు కూడా అనేక మంది నగరంలో ఉన్నారు. వారికి ఉన్నట్లుండి అనారోగ్య సమస్యలు వస్తే పట్టించుకునేవారు ఎవరూ ఉండరు. ఇక చనిపోతే కనీసం అంత్యక్రియలు చేయడానికి కూడా ఎవరూ ముందుకు రారు. అదిగో ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం రాచకొండ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు.

సీనియర్ సిటిజన్ కేర్ అండ్ కన్సర్న్ డెస్క్. ఆగష్టు 15 నుంచి ఈ కార్యక్రమం మొదలవుతుంది. ఈమధ్య కాలంలో నగరంలో ఒంటరిగా ఉండే వృద్ధులనే టార్గెట్ చేసుకుని నేరగాళ్లు రెచ్చిపోతు న్నారు. వారిపై నేరాలు పెరుగు తున్నందున.. వృద్ధులకు భరోసా కల్పించడం కోసం రాచకొండ పోలీసులు ఈ డెస్క్ ప్రారంభించబోతున్నారు. దీనిలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వృద్ధులను గుర్తించి.. జాబితా



తయారు చేస్తారు. ముందుగా ఈ పోలీస్ స్టేషన్ల పరిధిలో.. 70 ఏళ్లు పైబడిన వృద్ధులను గుర్తిస్తారు. పిల్లలు విదేశాల్లో ఉండి, ఒంటరిగా ఉంటున్న వారిని కూడా ఈ జాబితాలో చేర్చుతారు. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో వృద్ధుల వివరాలు సేకరించి ఒక జాబితాను తయారు చేస్తారు. స్థానిక ఎస్సైలు, పెట్రోలింగ్ సిబ్బంది గస్తీకి వెళ్ళినప్పుడు ఈ రికార్డులో నమోదైన వృద్ధులను కలుస్తారు.ప్రస్తుతం ఒక్కో పోలీస్ స్టేషన్ పరిధిలో 5-10 మంది వరకు, మొత్తం 550 మంది వృద్ధులను గుర్తించారు. వీరిలో కొందరు వృద్ధులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాంటి వారిని కూడా ఈ జాబితాలో చేర్చారు. నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ కేర్ అండ్ కన్సర్న్ డెస్క్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. అంటే, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి చర్యలు తీసుకుంటు న్నారు.. కార్యక్రమం అమలు ఎలా ఉంది వంటి వివరాలను పర్యవేక్షిస్తారు.

గత కొంత కాలంగా మన దగ్గర ఒంటరిగా ఉండే వృద్ధులపై నేరాలు ఎక్కువ అవుతున్నాయి. కొన్నిసార్లు దొంగతనానికి వచ్చిన వారు వారిని చంపేస్తున్నారు. అలానే ఎవరైనా అనారోగ్యంతో చనిపోతే, పట్టించుకునే వారు లేక చాలా రోజుల తర్వాత తెలుస్తోంది. కొందరు సహాయం చేస్తామని నటిస్తూ ఆస్తి పత్రాలు, డబ్బులు కాజేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు కూడా వృద్ధులను మోసం చేస్తు న్నారు. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు ఎక్కువగా వృద్ధులే ఉంటున్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించి వారికి భరోసా కల్పించడం కోసమే ఈకార్యక్రమాన్ని అమలు చేయబోతున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు తరచూ వెళ్లి వృద్ధులను కలవడం వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించేందుకు అవకాశం లభిస్తుంది. అలానే వారిలో కూడా ఒంటరిగా ఉన్నామనే అభద్రతాభావం తగ్గిపోతుంది. నిత్యం కలవడం వల్ల వేధింపులు వంటివి వెలుగులోకి వస్తాయి అని పోలీసులు భావిస్తున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లలో అపశ్రుతి..

**భూపాలపల్లి:** ముగ్గురు విద్యార్థులకు కరెంట్ షాక్.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండ ల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు, అటెండర్‌కు కరెంట్ షాక్ తగిలింది. స్వాతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకోగా.. నలుగురిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఎలాంటి ప్రమాదం లేదు. సిద్దిపేట జిల్లాలో పంచాయతీ కార్మికుడు ఈ వేడుకల్లో భాగంగా కరెంట్ షాక్‌తో మృతి చెందాడు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం జరుగు తున్న ఏర్పాట్లలో రెండు వేర్వేరు చోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవ్‌పూర్ ప్రభుత్వ పాఠ శాలలో ముగ్గురు విద్యార్థులు, ఒక అటెండర్‌కు కరెంట్ షాక్ తగిలింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం పాఠశాల భవనంపై ఉన్న జెండా రాడ్‌ను కిందికి తెస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన నలుగురినీ వెంటనే మహదేవ్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వారిని భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తు.. వారు ప్రస్తుతం క్షేమంగానే ఉన్నట్లు సమాచారం.

వేచరేణి గ్రామంలో జరిగిన మరో విషాదకర సంఘటనలో.. జెండా పైపు ఏర్పాటు చేస్తుండగా గ్రామ పంచా యతీ కార్మికుడు మెయిన్ పాషా (35) విద్యుత్ షాక్‌కు గురై మరణించాడు. అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించి నప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ రెండు సంఘటనలు స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల సమయంలో భద్రతా లోపాలపై తీవ్ర ఆందోళనలను పెంచుతున్నాయి. ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్నందున, అధికారులు, ప్రజలు మరింత అప్రమ త్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండా లంటే కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. విద్యుత్‌కు సంబంధించిన పనులను ఎప్పుడూ అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్ల పర్యవేక్షణ లోనే చేయించాలి. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు, వైర్ల దగ్గరకు పిల్లలు, ప్రజలు వెళ్లకుండా చూడాలి. పాఠశాలలు, ఇతర సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు చేసేటప్పుడు.. పనులన్నీ పూర్తి భద్రతా ప్రమాణాలతో జరిగేలా పర్యవేక్షించాలి. కారణం ఏంటంటే.. ఏ చిన్న నిర్లక్ష్యం అయినా.. నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. అందుకే ఏర్పాట్లు చేసే క్రమంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

## సెప్టెంబర్ 27 నుంచి సేవలు ప్రారంభం

**తెలంగాణ:** ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో మరో పోలీస్ ఫోర్స్‌ని ఏర్పాటు చేసేం దుకు రెడీ అవుతోంది. పర్యాటక రంగానికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు వ్యవస్థను అమల్లో కి తేనుంది. సెప్టెంబర్ 27 నుంచి రాష్ట్రంలో టూరిస్ట్ పోలీసు వ్యవస్థను ప్రారంభించనున్నారు. తొలి దశలో 80 మంది సిబ్బందిని కేటాయించను న్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో వీరు విధులు నిర్వర్తించనున్నారు. ఈమేరకు డీజీపీ జితేందర్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.

రాష్ట్రంలో మరో పోలీస్ వ్యవస్థను తీసుకురానున్నారు. ఈ కొత్త పోలీస్ డిపార్ట్‌మెంట్ వచ్చే నెల అనగా సెప్టెంబర్ 27 నుంచి సేవలు ప్రారంభించనుందని రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. ఇంతకు కొత్త పోలీస్ శాఖ విధులు ఏంటంటే.. పర్యాటక రంగానికి సేవలు అందించేం దుకు టూరిస్ట్ పోలీసులను తీసుకురానున్నారు. సెప్టెంబర్ 27ప్రపంచ పర్యాటక దినోత్సవం సంద ర్భంగా టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను ప్రారంభించడా నికి సిద్ధమవుతున్నారు. టూరిజం శాఖ, పోలీస్ శాఖల మధ్య సమన్వయ సమావేశం జరిగింది. బుధవారం నాడు జరిగిన ఈ భేటీలో తెలంగాణలో టూరిజం అభివృద్ధి, భద్రతపై చర్చిం చారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తొలిదశలో 80మంది పోలీసు సిబ్బందిని టూరిజం శాఖకు కేటాయిస్తామని తెలిపారు.

## ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ.. త్వరలోనే పనులు ప్రారంభం..



**సంగారెడ్డి:** జిల్లా జహీరాబాద్‌లో రూ.15 వేల కోట్ల పెట్టుబడితో 'జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ' రూపుదిద్దుకోనుంది. 3,245 ఎకరాల్లో నిర్మించనున్న ఈ సిటీ ద్వారా 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. మౌలిక సదుపాయాల పనుల టెండర్లు అక్టోబర్‌లో ఖరారు కానున్నాయి. ఒకటిన్నర సంవత్సరంలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం రూపురేఖలు త్వరలో పూర్తిగా మారిపోనున్నాయి. అక్కడ నిర్మించ తలపెట్టిన 'జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ' పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. అవసరమైన అన్ని అనుమతులు లభించడంతో.. మరికొన్ని నెలల్లో మౌలిక సదుపాయాల పనులు మొదలయ్యే అవకాశం ఉంది. ఈ స్మార్ట్ సిటీ ద్వారా రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, దాదాపు 2 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అంచనా. హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని 17 గ్రామాల్లోని సుమారు 12,300 ఎకరాల్లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా ప్రారంభించారు. మొదటి దశలో భాగంగా.. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ ప్రాంతంలో 3,245 ఎకరాల్లో ఈ స్మార్ట్ సిటీని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఇప్పటికే టెండర్లను ఆహ్వానించింది. మొత్తం 3,200 ఎకరాల్లో, 1,900 ఎకరాలను పారిశ్రామిక అవసరాలకు, 650 ఎకరాలను గ్రీన్ ఏరియాస్ కోసం, మిగిలిన భూమిని నివాస, వాణిజ్య, లాజిస్టిక్స్, ఇతర మౌలిక సదుపాయాల కోసం కేటాయించారు. ఈ స్మార్ట్ సిటీలో ఆహార శుద్ధి, ఆటోమోటివ్, లోహాలు, విద్యుత్ పరికరాలు, రైలు ఇంజిన్‌లు, విమానాలు, సైనిక పరికరాలు వంటి వివిధ తయారీ యూనిట్లను నెలకొల్పనున్నారు.

ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 2,369 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వాటా రూ. 620.96 కోట్లు (51%), నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వాటా రూ. 596 కోట్లు (49%) ఉంటుంది. మిగిలిన నిధులను అప్పుల రూపంలో సమీకరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ లిమిటెడ్ అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేశారు.

విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు.. మౌలిక సదుపాయాల పనుల టెండర్లు అక్టోబర్‌లో ఖరారు అవుతాయి. ఈ పనులను రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే 2,900 ఎకరాల భూమిని సేకరించారు. మిగిలిన భూ సేకరణ త్వరలో పూర్తవుతుందని అధికారులు తెలిపారు. గతంలో ఇక్కడ వేమ్ టెక్నాలజీస్ (511 ఎకరాలు), హ్యుందాయ్ (408 ఎకరాలు)కు భూమిని కేటాయించారు. తరువాత ప్రాజెక్ట్ విస్తీర్ణం 3,245 ఎకరాలకు పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం 2024లో కేంద్రానికి సమర్పించింది.



## వాహనదారులకు అలర్ట్.. ఈ రూట్లో రాకపోకలు బంద్..

**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా రేపు స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు అంగరంగ వైభవంగా జరుపుకోనున్నారు. 79వ సెలబ్రే షన్స్‌కు ఇటు హైదరాబాద్‌లో గోల్కొండ కోటలో ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ వేడుకల సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొన్ని రూట్లను బంద్ చేశారు. మరికొన్ని రూట్లలో మళ్లింపు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా.. గోల్కొం డ కోట సమీపంలో నివసించే వారు వాహనాలను రహదారుల పై పార్కింగ్ చేయవద్దని పోలీసులు సూచించారు.


భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రేపు (ఆగస్టు 15) ఉదయం 10 గంటలకు గోల్కొండ కోటలో వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల కోసం పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించే ఉద్దేశంతో.. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాందేవ్‌గూడ నుంచి గోల్కొండ కోట వరకు సాధారణ వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు.

హైదరాబాద్‌లోని ఇతర ప్రాంతాలతో పాటు, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వద్ద కూడా ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. గోల్కొండ కోటలో జరిగే వేడుకలకు వచ్చే సందర్శకుల కోసం అనేక ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

**మళ్లింపుల విషయానికి వస్తే..**

సెవెన్ టూంబ్స్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను జమాలి దర్వాజా వైపు మళ్లిస్తారు. బడా బజార్ నుంచి వచ్చే వాహనాలను ఐలాండ్ వైపు మళ్లిస్తారు. నార్సింగి, టిప్పు ఖాన్ వంతెనల నుంచి వచ్చే ట్రాఫిక్ రాందేవ్‌గూడ జంక్షన్ వద్ద మళ్లింపుకు గురవుతుంది. పార్కింగ్ ఏర్పాట్ల విషయానికి వస్తే.. వీఐపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు బాలా హిస్సార్, బడా బజార్ మసీదు మధ్య పార్కింగ్ స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వ సీనియర్ అధికారులకు గోల్కొండ బస్ స్టాప్ వద్ద, ఇతర ప్రముఖులకు ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద పార్కింగ్ ఉంది. మీడియా, అవార్డు గ్రహీతలు ఏరియా హాస్పిటల్‌లో పార్కింగ్ చేయాలి. సాధారణ ప్రజలు సెవెన్ టూంబ్స్, డెక్కన్ పార్క్, హుడా పార్క్‌లను ఉపయోగించుకోవచ్చు. ఈ ఏర్పాట్లలో ఎక్కడా అవాంఛనీయ ఘటనలను చోటు చేసుకుకోకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు ప్రజలకు సహాయం చేయడా నికి 90102 03626 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటు లో ఉంచారు. హైదరాబాద్‌లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తలు పాటించాలని కూడా హెచ్చరించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం, హత్య.. నిందితుడికి ఉరిశిక్ష,



**నల్గొండ:** నల్గొండలో జరిగిన మైనర్ బాలికపై అత్యాచారం, హత్య కేసులో పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. నిందితుడు మహమ్మద్ ముకర్రంకు ఉరిశిక్షతో పాటు రూ. 1.10 లక్షల జరిమానా విధించింది. 2013లో 12 ఏళ్ల బాలికపై ఈ దారుణం జరిగింది. సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయమూర్తి రోజా రమణి ఈ తీర్పును వెలువరించారు. ఈ తీర్పుపై బాలిక కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

నల్గొండలో జరిగిన మైనర్ బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్యకు పాల్పడిన నిందితుడు మహమ్మద్ ముకర్రంకు ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో 10 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం, పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుది తీర్పును వెలువరించారు. 2013లో నిందితుడు ముకర్రం.. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమెను హత్య చేసి, మృతదేహాన్ని నాలాలో పడేశాడు.

మూడు రోజుల అనంతరం పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించి, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో, హత్య కేసుల కింద కేసు నమోదు చేశారు. 2015లో పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. వాదనలు, వాయిదాల అనంతరం నేడు కోర్టు నిందితుడికి ఉరిశిక్షతో పాటు, రూ. 1.10 లక్షల జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుపై బాలిక కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

ఇలాంటి నేరాలకు కఠిన శిక్షలు పడాలని, సమాజంలో భయం ఏర్పడుతుందని అంటున్నారు. కఠినమైన శిక్షలు భవిష్యత్తులో ఇలాంటి నేరాలను అరికట్టడంలో సహాయపడతా యని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి తీర్పులు సమాజంలో న్యాయం పట్ల విశ్వాసాన్ని పెంచుతాయని చెబుతున్నారు. తెలంగాణలో ఇలాంటి నేరాలకు సంబంధించి కఠిన శిక్షలు విధించడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా పలు కేసుల్లో కోర్టులు ఉరిశిక్షతో పాటు కఠినమైన శిక్షలను విధించాయి.

పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్‌లోనూ ఇటీవల పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 15 ఏళ్ల కన్న కూతురిపై అత్యాచారం చేసి, గొంతు నులిమి హత్య చేసిన నిందితుడైన తండ్రికి కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ ఘటన జరిగిన 15 నెలల్లోనే విచారణ పూర్తి చేసి ఈ తీర్పు ఇవ్వడం గమనార్హం. గత ఏడాది మే 13న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. పోస్ట్‌మార్టం నివేదిక, డీఎన్‌ఏ ఆధారాలు, తల్లి వాంగ్మూలం వంటి సాక్ష్యాల ఆధారంగా జడ్జి సుపర్ణ బందోపాధ్యాయ ఈ కఠినమైన శిక్షను ఖరారు చేశారు. తాజాగా నల్గొండలోనూ న్యాయమూర్తి నిందితుడికి ఉరిశిక్షను ఖరారు చేశారు.



## బ్యాలెట్‌లో బయటపడ్డ చిట్టీ.. ఏం రాసి ఉందంటే?

పులివెందుల: జడ్పీటీసీ బైపోల్స్‌లో టీడీపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక 30 ఏళ్ల తర్వాత తొలిసారి పులివెందులలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరింది. దీంతో పసుపు పార్టీ.. సంబరాల్లో మునిగి పోయింది. అయితే గురువారం ఉదయం బ్యాలెట్ బాక్స్‌లను ఓపెన్ చేసి లెక్కించిన ఎన్నికల అధికారులు.. అందులో పోలైన ఓట్లను కట్టలుగా కట్టి లెక్కించారు. ఈ సందర్భంగా అందులో ఒక చీటీని గుర్తించారు. అందులో ఉన్నది చూసి ఎలక్షన్ ఆఫీసర్లే అవాక్కయ్యారు. ఇంతకీ అందులో ఏముందంటే?

ఏపీ రాజకీయాల్లో ఇవాళ ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠను రేకెత్తించిన పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ రికార్డు స్థాయి విజయం దక్కించుకున్న సంగతి తెలిసిందే. 30 ఏళ్ల తర్వాత.. పులివెందుల జిల్లా పరిషత్‌పై టీడీపీ జెండా రెపరెపలాడింది. టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి .. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై 6 వేలకుపైగా ఓట్లతో ఘన విజయం సాధించారు. జడ్పీటీసీగా గెలిచిన మారెడ్డి లతా రెడ్డి.. పులివెందుల టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి భార్య కావడం గమనార్హం. ఇక జడ్పీటీసీ ఉపఎన్నిక అయినప్పటికీ.. అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నిక లాంటి ఉత్కంఠ పులివెందులలో చోటు చేసుకుంది. అయితే ఈ పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది.

గురువారం ఉదయం కౌంటింగ్ ప్రారంభించిన అధికారులకు బ్యాలెట్ బాక్సులో ఒక చీటీ లభించింది. ఆ చీటీలో రాసి ఉన్నది చూసిన అధికారులు.. అవాక్కయ్యారు. ఎందుకంటే అందులో.. 30 ఏళ్ల తర్వాత పులివెందులలో ఓటు వేసినందుకు చాలా సంతోషంగా ఉందని రాసి ఉంది. ఎన్నో ఏళ్లుగా పులివెందులలో ఎన్నికలు జరుగుతున్నప్పటికీ.. పోలింగ్‌లో పాల్గొనకుండా ప్రజలను అడ్డుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతుండగా.. ఇలాంటి పరిస్థితుల్లో ఆ చీటీ బయటికి రావడం గమనార్హం. ఓట్ల లెక్కింపులో భాగంగా 25 ఓట్లను ఒక కట్టగా ఎన్నికల అధికారులు కట్టే సమయంలో అందులోనుంచి ఒక స్లిప్ బయటికి వచ్చింది. అయితే ఆ స్లిప్ ఎవరు రాశారు అనేది మాత్రం ఎన్నికల అధికారులు గుర్తించలేదు. ఇప్పుడు ఈ చిట్టీకి సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తెగ వైరల్ అవుతోంది. మరోవైపు.. పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా ఈసారి 11 మంది అభ్యర్థులు పోటీ చేశారు. కడప నగరంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. 2016 మినహా ప్రతీ ఎన్నికలోనూ పులివెందులలో జెడ్పీటీసీ స్థానం ఏకగ్రీవం అయ్యింది.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతారెడ్డి.. 6,035 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేక పోయారు. వైసీపీ అభ్యర్థికి కేవలం 683 ఓట్లు మాత్రమే పడ్డాయి. కాంగ్రెస్ పార్టీకి, ఇండిపెండెంట్ అభ్యర్థులకు 100 లోపు ఓట్లే లభించాయి. ఇక పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

## వైసీపీకి వరుస షాక్‌లు..

ఏపీ: వైఎస్సార్‌సీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరంలో ఎంపీపీ స్థానాన్ని కోల్పోయింది. టీడీపీ మద్దతుతో కేసుబోయిన వెంకటలక్ష్మి ఎంపీపీగా ఎన్నికయ్యారు. మరోవైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలులో కడలి శ్రీదుర్గ ఏకగ్రీవంగా ఎంపీపీగా ఎన్నికయ్యారు. వైఎస్సార్‌సీపీ సభ్యులు ఎన్నికలకు గైర్హాజరయ్యారు. ఇటీవల రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ వరుసగా పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల్ని.. జెడ్పీ, ఎంపీపీ పదవులు కోల్పోయిన విషయం తెలిసిందే.

ఏపీలో వైఎస్సార్‌సీపీకి మరోసారి ఎదురు దెబ్బ తగిలింది.. మరో ఎంపీపీ స్థానాలు ఆ పార్టీ చేజారాయి. ఈ రెండు పదవులు కూటమి ఖాతాలోకి వెళ్లాయి. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండల పరిషత్తు అధ్యక్ష ఎన్నిక బుధవారం జరిగింది. ఇంఛార్జ్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు రాజీనామాతో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయారు. ఒక్కో గ్రూపులో ఎనిమిది మంది సభ్యులు ఉన్నారు. టీడీపీకి చెందిన ముగ్గురు సభ్యులు వెంకటలక్ష్మికి మద్దతు తెలిపారు. కొరుప్రోలు ఎంపీటీసీ సభ్యురాలు కేసుబోయిన వెంకటలక్ష్మి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. టీడీపీ మద్దతుతో ఆమె గెలిచారు.

గతంలో MPPగా పనిచేసిన వెంకటలక్ష్మి రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల కమిషన్ MPP ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అధికారులు ఏర్పాట్లు చేసినా సభ్యులు రాలేదు. దీంతో గత నెలలో ఎన్నిక వాయిదా పడింది.. మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వడంతో రిటర్నింగ్ అధికారి మనోరమ బుధవారం ఎన్నిక నిర్వహించారు. మొత్తం 20 మంది సభ్యులకు 19 మంది వచ్చారు. వాకపాడు సభ్యుడు పేర్ల మాధవ ఆలస్యంగా వచ్చారు. అందుకే ఆయనకు ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వలేదు.

బీసీ మహిళకు పదవి కేటాయించడంతో వైఎస్సార్‌సీపీ నుంచి వియ్యపు సత్యసూర్య విజయకుమారి నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా కేసుబోయిన వెంకటలక్ష్మి కూడా నామినేషన్ వేశారు. అయితే నకరబోయిన వెంకటలక్ష్మి వేసిన నామినేషన్‌ను అధికారులు ఎవరూ మద్దతు తెలపకపోవడంతో తిరస్కరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయకుమారికి ఏడుగురు.. స్వతంత్ర అభ్యర్థి వెంకటలక్ష్మికి పదిమంది మద్దతు తెలిపారు.. దీంతో వెంకటలక్ష్మి గెలిచినట్లు ప్రకటించారు.

# 48 గంటలు గడువు.. చేయకపోతే నేనే ధర్నా చేస్తా..

ఎన్టీఆర్ జిల్లా: మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సంచలన ప్రకటన చేశారు. మైలవరం నుంచి నూజివీడు వెళ్లే రహదారి అభివృద్ధి పనుల టెండర్లను 48 గంటల్లో పిలవాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీఈ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతానని హెచ్చరించారు. నిధులు మంజూరైనా అధికారులు టెండర్లు పిలవకుండా జాప్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యే 48 గంటలు డెడ్‌లైన్ విధించారు.. లేకపోతే ధర్నాకు కూర్చుంటాను అంటూ సంచలన ప్రకటన చేయడం హాట్‌టాపిక్ అయ్యింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మైలవరం నుంచి నూజివీడు వెళ్లే రహదారి అభివృద్ధి పనుల టెండర్లను 48 గంటల్లో పిలవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే సీఈ కార్యాలయం ముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. రహదారి అభివృద్ధికి ప్రభుత్వం



నిధులు మంజూరు చేసినా, రోడ్లు భవనాలశాఖకు చెందిన అధికారి టెండర్లు పిలవకుండా ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మైలవరం మండలం తోలుకోడు పీఏసీఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే అధికారి తీరుపై మండిపడ్డారు. తాను దెబ్బ తిన్న ఆ రోడ్డు అభివృద్ధికి సంబంధించి నిధుల కేటాయింపునకు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి చుట్టూ తిరిగాను అన్నారు. ఏకంగా రోడ్డు కోసం రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయించాను అన్నారు.

రోడ్డు పనుల కోసం నిధులు తెచ్చినా, అధికారులు టెండర్లు పిలవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెండర్లు పిలవాలని, లేకపోతే ఆందోళన చేస్తానన్నారు. గత ప్రభుత్వ కాంట్రాక్టర్‌ను దృష్టిలో ఉంచుకుని, తన నియోజకవర్గంలో పనులు జరగకుండా అధికారి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై మంత్రి బీసీ జనార్దన రెడ్డికి, ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండేకు ఫిర్యాదు చేయడంతో వారు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. తాను వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వచ్చినందుకే అధికారి తనపై ఇలా వ్యవహరిస్తున్నారన్నారు.

కందులపాడు, విస్సన్నపేట రహదారికి కేంద్రం నుంచి రూ.40 కోట్లు మంజూరు చేయించినా.. టెండర్ల విషయంలో అధికారి వాటిని రద్దు చేశారన్నారు. జి.కొండూరు నుంచి గంగినేనిపాలెం రోడ్డుతో పాటు, నియోజకవర్గంలోని మూడు ప్రధాన రహదారుల పరిస్థితికి అధికారి కారణమని ఆయన ఆరోపించారు. ఈ విషయాలన్నీ మంత్రి నారా లోకేశ్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. మొత్తం మీద మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.. దీనిపై సీఈ స్పందించాల్సి ఉంది.

## బార్‌ల టైమింగ్స్ మారాయి.. కొత్తగా పాలసీ..

ఆంధ్రప్రదేశ్: కొత్త బార్ పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది, ఇది సెప్టెంబర్ 1, 2024 నుండి ఆగస్టు 31, 2028 వరకు అమల్లో ఉంటుంది. 840 బార్లకు లైసెన్సులు లాటరీ ద్వారా ఇస్తారు, గీత కార్మికులకు 10% బార్లు రిజర్వ్ చేయబడ్డాయి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉంచవచ్చు, జనాభా ఆధారంగా లైసెన్సు రుసుము నిర్ణయించబడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కొత్త బార్ పాలసీని ఖరారు చేసింది. ఈ పాలసీ ప్రకారం మూడేళ్ల పాటూ బార్లు నడుస్తాయి. లైసెన్సులు ఇవ్వడానికి 840 బార్లను ఎంపిక చేశారు. లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎన్నుకుంటారు. ప్రతి బార్‌కు కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తారు. సెప్టెంబర్ 1, 2024 నుంచి ఆగస్టు 31, 2028 వరకు ఇది అమల్లో ఉంటుంది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. దరఖాస్తులు, లైసెన్సుల ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది.

ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉంచవచ్చు. గతంలో ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకే అనుమతి ఉండేది. అలాగే, క్వార్టర్ బాటిల్ రూ.99కి అమ్మే మద్యం బార్లలో అమ్మడానికి వీల్లేదు. గీత కార్మికుల కోసం 10% బార్లు రిజర్వ్ చేశారు. వారికి లైసెన్స్ ఫీజులో 50% రాయితీ ఉంటుంది. తిరుపతి విమానాశ్రయం మినహా మిగిలిన ఎయిర్‌పోర్ట్‌లలో బార్లకు అనుమతిస్తారు.



ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ ఈ నెల 31తో ముగియనుంది. దీని స్థానంలో కొత్త పాలసీని తీసుకొచ్చారు. దీని కోసం తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లోని విధానాలను పరిశీలించారు. గతంలో లైసెన్సులు వేలం ద్వారా ఇచ్చేవారు. కానీ ఈసారి లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలని నిర్ణయించారు. జనాభా ఆధారంగా లైసెన్సు రుసుమును నిర్ణయించారు. జనాభా తక్కువగా ఉన్న నగర పంచాయతీల్లో లైసెన్సు రుసుము తక్కువగా ఉంటుంది. 50 వేల కంటే తక్కువ జనాభా ఉంటే రూ.35 లక్షలు చెల్లించాలి. 50 వేల నుంచి 5 లక్షల మధ్య జనాభా ఉంటే రూ.55 లక్షలు చెల్లించాలి. 5 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉంటే రూ.75 లక్షలు చెల్లించాలి. ఇది ఏడాదికి చెల్లించే రుసుము.. దరఖాస్తు రుసుము మాత్రం రూ.5 లక్షలుగా నిర్ణయించారు.

## ఒంటిమిట్టలోనూ విజయం..

ఒంటిమిట్ట: జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఒంటిమిట్టలో ముద్దుకృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. టీడీపీ అభ్యర్థికి 6267 మెజార్టీతో గెలిచారు. వైసీపీ నేతలు ఎన్నికల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కౌంటింగ్‌ను బహిష్కరించారు. పులివెందులలో న్యాయం గెలిచిందని టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌ను ఓడిస్తామని సవాల్ చేశారు. ఈ గెలుపు తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహాన్నిచ్చింది.

ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి 6267 ఓట్ల మెజార్టీతో గెలిచారు. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12708 ఓట్లు రాగా.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6513 ఓట్లు వచ్చాయి.. మిగిలి న ఓట్లు స్వతంత్ర అభ్యర్థులకు వచ్చాయి. టీడీపీ అభ్యర్థికి 6267 ఓట్ల మెజార్టీ వచ్చిందని ప్రకటించారు. ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. కడప పాలిటెక్నిక్ కళాశాలలో



ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల ఓట్ల లెక్కిం పు జరిగింది. వైసీపీ నేతలు ఎన్నికలు ఏకపక్షంగా జరిగా యని ఆరోపిస్తూ కౌంటింగ్‌ను బహిష్కరించారు. పది టేబు ళ్లలో రెండు రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి చేశారు. ప్రతి టేబుల్‌పై 1,000 ఓట్లు లెక్కించడానికి ఏర్పాట్లు చేశారు.

ఇటు పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ గెలిచింది. ఈ ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి విజయం సాధించారు.. ఆమెకు 6,035 ఓట్ల మెజార్టీ వచ్చింది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి. మిగిలిన వారిలో స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ స్థానానికి టీడీపీ, వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 11 మంది పోటీపడిన సంగతి తెలిసిందే. పులివెందులలో న్యాయం, ధర్మం గెలిచాయ న్నారు టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి. పులివెందుల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని.. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కూడా ఓడిస్తామన్నారు.

గత 30 ఏళ్లుగా పులివెందులలో జెడ్పీటీసీ ఎన్నికలు జరగలేదని టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి విమర్శించారు. ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను జగన్ భ్రష్టు పట్టించారని ఆరోపించారు. పులివెందులలో ఊహించిన దానికన్నా ఎక్కువ మెజార్టీ వచ్చిందన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి రీ పోలింగ్ అడిగారని.. రీ పోలింగ్‌లో కూడా కూటమి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి గెలిచారన్నారు. జగన్ గంగమ్మ జాతర, రప్పా రప్పా అంటున్నారని, పులివెందుల ఉప ఎన్నికలో రప్పా రప్పా బ్యాచ్ ఏమైందని ప్రశ్నించారు.

## 2కేజీల పులసచేప వేలంపాట..



ఏపీ: గోదావరి జిల్లాల్లో పులస చేపలకు రికార్డు ధరలు నమోదవుతున్నాయి. గోదావరిలో పులస చేపలు దొరకడం చాలా కష్టమైపోయింది.. దీంతో ధరలు భారీగా పెరిగాయి. తాజాగా యానాం రేవులో 1.6 కేజీల పులస చేప మత్స్యకారులకు దొరికింది. కాకినాడకు చెందిన ఒక వ్యక్తి ఈ చేపను కొన్నారని మార్కెట్‌కు చెందిన వెంకటేష్ పెమ్మాడి చెబుతు న్నారు.. ఆ చేప రూ.28 వేలకు అమ్ముడుపోయింది. ఇక్కడే మరో పులస చేపను రూ.23 వేలకు అమ్మా రు. పులస చేపలు దొరకడం తగ్గిపోవడంతో ధరలు భారీగా పెరిగాయని చెబుతున్నారు.

గోదావరి జిల్లాల్లోని ధవళేశ్వరం బ్యారేజీ, పి.గన్నవరం, బోడసకుర్రు, పొట్టిలంక, రెబ్బనపల్లి, గోడితిప్ప, యానాం ప్రాంతాల్లో పులస చేపలకు మంచి గిరాకీ ఉంది. గోదావరిలో వరదలు మొదలైనా, ఇప్పటివరకు యానాం దగ్గర కొన్ని పులసలు మాత్రమే దొరికాయి. వాటిని రూ.17 వేలు నుంచి 23, 25 వేల వరకు అమ్మారు. ఈ నేపథ్యంలో, మాంసాహారులు మత్స్యకారులకు ముందస్తుగా డబ్బులు ఇస్తున్నారు. విలస చేపలు సముద్రం నుంచి గోదావరికి సంతానోత్పత్తి కోసం వస్తాయి.. వీటిని పులసలు అంటారు. రుచిగా ఉండటంతో వీటి వేట ఎక్కువైంది.. కాలుష్యం వల్ల గుడ్లు పెట్టలేకపోతున్నాయి. దీంతో పులసల సంఖ్య తగ్గింది అంటున్నారు. అధికారులు పులసలను కాపాడాలని మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నారు. రెండేళ్ల క్రితం గోదావరిలో పులస చేపలు బాగా దొరికేవి.. కానీ గతేడాది నుంచి వాటి లభ్యత తగ్గిపోయింది.. ధరలు ఆకాశాన్ని తాకాయి. మత్స్యకారులు ప్రతిరోజు గోడితిప్ప, బోడసకుర్రు గ్రామాల్లో పులసల కోసం ఎదురు చూస్తున్నారు. వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి వచ్చే వరకు ఎదురు చూసి, చేపలు దొరక్కపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. దీని వల్ల మార్కెట్లో పులస చేపల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేజీ ఉండే చేప ధర కూడా ఏకంగా రూ.20వేల వరకు పలుకుతోంది. ఇటు గోదావరిలో పులస చేపలు కనిపించకపోయినా.. యానాం మార్కెట్లో విలస చేపలుదొరుకుతున్నాయి. కొందరు వ్యాపారులు మాత్రం ఈ చేపల డిమాండ్ ను సొమ్ము చేసుకుంటున్నారు. కోల్‌కతా, హౌరా నుంచి విలస చేపలను తెచ్చి పులస చేపల పేరుతో అమ్ముతున్నారు. ప్రస్తుతం ఆ మార్కెట్లో వాటి ధర రూ.600 నుండి రూ.1300 వరకు ఉంది.

## సైబర్ కేటుగాడికి షాకిచ్చిన ఎల్ఐసీ ఏజెంట్..


పల్నాడు: మోసగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. నకిలీ ఫోన్ కాల్స్ చేసి డబ్బులు అడుగుతున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ఫైల్స్ పంపి మోసం చేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో నిండా మంచేస్తున్నారు. అయితే ఓ వ్యక్తి మాత్రం సైబర్ మోసగాళ్లకు రివర్స్ షాకిచ్చారు. తెలివిగా వ్యవహరించి సైబర్ కేటుగాళ్లకు మోసాన్ని తిప్పికొట్టారు. సత్తెనపల్లికి చెందిన శ్రీనివాసరావు ఎల్ఐసీ ఏజెంట్.. ఆయన కుమార్తె సౌజన్య ఐటీ ఉద్యోగం చేస్తున్నారు.. హైదరాబాద్‌లో ఉంటున్నారు. అయితే బుధవారం మధ్యాహ్నం శ్రీనివాసరావుకు ఓ ఫోన్ కాల్ వచ్చింది.. అవతలి వ్యక్తి శ్రీనివాసరావుతో.. 'మీ అమ్మాయి డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నారు.. ఆమెను అరెస్ట్ చేశాం' అని చెప్పాడు. కూతురి గురించి అలా చెప్పగానే కంగారుపడిన శ్రీనివాసరావుకు ఏం చేయాలో తెలియలేదు.. ఆయన అదే సమయంలో ఎల్ఐసీ ఏజెంటు కార్యాలయంలో ఉన్నారు. వెంటనే ఆయన అక్కడే ఉన్న ఎల్ఐసీ అధికారికి ఫోన్ ఇచ్చారు. ఆయన ఆ కాల్ మాట్లాడి సైబర్ మోసమని గుర్తించారు. సైబర్ మోసగాడితో కాల్ మాట్లాడుతూ ఉండగానే.. శ్రీనివాసరావు కూతురు సౌజన్యకు ఫోన్ చేశారు. అయితే ఆమె తాను తాను ఆఫీసులో ఉన్నానని చెప్పాడంతో శ్రీనివాసరావు ఊపిరి పీల్చుకున్నారు. అయితే సైబర్ మోసగాడు మాటలు మార్చి మోసం చేసే ప్రయత్నం చేసినా తెలివిగా సమాధానం చెప్పి తప్పించుకున్నారు.. దెబ్బకు ఫోన్ పెట్టేశాడు. ఈ నెల 6న సత్తెనపల్లి నియోజకవర్గం పరిధిలో ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెంలో ఇదే తరహాలో మోసం జరిగింది. సైబర్ కేటుగాడు ఓ వ్యక్తికి కాల్ చేసి మీ అబ్బాయి కిడ్నాప్, అరెస్ట్ అంటూ బెదిరించడంతో కిరాణా వ్యాపారి రూ. 50వేలు ఫోన్ పే చేసి మోసపోయిన సంగతి తెలిసిందే. మొత్తానికి శ్రీనివాసరావు సైబర్ మోసగాడికి రివర్స్ షాకిచ్చారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు. ప్రజలు డిజిటల్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ అరెస్టులు, బహుమతులు, లాటరీలు, ఆన్‌లైన్ గేమింగ్, రుణ యాప్‌లు, హనీట్రాప్‌లు, డేటా హ్యాకింగ్ వంటి మోసాలు జరుగుతున్నాయి. వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో సమాచారం పంచుకునేటప్పుడు జాగ్రత్త వహించాలని.. లింకులు, ఫైల్స్‌కు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు డబ్బులు విడుదల చేసింది. అయితే, చాలామంది లబ్ధిదారులకు ఈ పథకాల గురించి అవగాహన లేదు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు మోసగాళ్లు డబ్బులు కాజేస్తున్నారు. కాబట్టి అనుమానాస్పద లింక్‌లను తెరవకూడదని, విద్యార్థులే తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులు సూచిస్తున్నారు.

## మూడు నామాలతో పుట్టిన ఆవుదూడ..

చిత్తూరు: జిల్లాలో రవినాయుడు అనే రైతు ఆవుకు పుట్టిన దూడ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ దూడ నుదుటిపై మూడు నామాలు ఉండటంతో ఇది దైవలీల అని స్థానికులు భావిస్తున్నారు. గతంలో రవినాయుడు తన పశువులు కోలుకుంటే టీటీడీకి ఇస్తానని మొక్కుకున్నాడు. నామాలతో దూడ పుట్టడంతో తన మొక్కు తీర్చుకోవాలని నిర్ణయించుకు న్నాడు. ఈ సంఘటన ఆ చుట్టుపక్కల గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.

చిత్తూరు జిల్లాలో ఒక ఆసక్తికర సంఘటన జరిగింది. చౌడేపల్లె మండలం గడంవారిపల్లె పంచాయతీలోని పెద్దకంపల్లెలో రవినాయుడు అనే రైతుకు చెందిన ఆవుదూడ నుదుటిపై మూడు నామాలతో పుట్టింది. గతంలో పశువులకు వచ్చిన లంపిస్కిన్ వ్యాధి నయమైతే దూడను టీటీడీ గోశాలకు ఇస్తానని రవినాయుడు మొక్కుకున్నాడు. ఆవులు కోలుకున్నా, పని ఒత్తిడిలో ఆయన మొక్కు తీర్చడం ఆలస్యం చేశాడు. రెండు రోజుల క్రితం ఆయన ఆవు ఒక దూడకు జన్మనిచ్చింది. ఆ దూడ నుదుటిపై తెల్ల రంగులో మూడు నామాలు ఉన్నాయి. ఇది చూసి రవినాయుడు ఆశ్చర్యపోయాడు.ఇప్పుడు శ్రీవారి మొక్కు సంగతి గుర్తుకు వచ్చింది.. ఇప్పుడు నామాలతో దూడ పుట్టడంతో ఆ మొక్కును తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. రెండు దూడలను టీటీడీకి ఇవ్వాలని నిర్ణయించుకు న్నాడు.. అయితే నామాలతో పుట్టిన ఈ దూడను కూడా మొక్కులో భాగంగా టీటీడీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాడు రవినాయుడు. ఇదంతా వేంకటేశ్వరస్వామి మహత్యం ఒటున్నారు స్థానికులు.. ఇప్పుడు ఈ దూడ గురించి స్థానికంగా చర్చ జరుగుతోంది.

## రెండు జిల్లాల పేరు మార్పు..



ఏపీ: జిల్లాల పునర్విభజన, పేర్ల మార్పుపై మంత్రుల సబ్ కమిటీ తొలిసారి సమావేశమైంది. జిల్లాల పేర్లు మార్చాలని, కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని పలు వినతులు వచ్చాయి. గుర్రం జాషువా పేరు పెట్టాలని, మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి సెప్టెంబర్ 15న ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. ప్రజల నుండి వినతులను స్వీకరిస్తారు. జిల్లాల పునర్విభజన, జిల్లాల పేరు మార్పు, కొత్త జిల్లాల ఏర్పాటు, సరిహద్దులు మార్పుల అంశంపై తెరపైకి వచ్చింది. ఏపీ ప్రభుత్వం నియమించిన మంత్రుల సబ్ కమిటీ తొలిసారి సమావేశమైంది.. పలు కీలక అంశాలపై చర్చించారు. అయితే కమిటీ సమావేశమైన తొలిరోజే భారీగా వినతులు వచ్చాయి.. జిల్లాల పేర్లు మార్చాలని, కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని.. గ్రామాలు, మండలాలపై కూడా మంత్రులకు రిక్వెస్ట్ చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాను విభజించి ఏర్పాటు చేసిన గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలు ఏర్పడ్డాయి.. అయితే గుంటూరు, పల్నాడు, బాపట్ల.. ఈ మూడు జిల్లాల్లో ఏదో ఒక దానికి కవి గుర్రం జాషువా పేరు పెట్టాలనే వినతి వచ్చింది. అలాగేదుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు బాపట్ల జిల్లాకు పెట్టాలనే డిమాండ్ వచ్చింది.. చీరాల-బాపట్ల మధ్య బాపట్ల జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మరో వినతి సమర్పించారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని కోరారు.. వినతి పత్రం అందించారు.

వీటితో పాటుగా చిత్తూరు జిల్లాలో ఉన్న వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని కోరారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలంలో ఉన్న మడిచర్ల, కొత్తపల్లి, బిళ్లపల్లి గ్రామాల్ని నుంచి తొలగించాలని.. ఆ ఊర్లను నూజివీడు/ముసునూరు మండలాల్లో కలపాలని కోరుతున్నారు. ఇటు శ్రీకాకుళం జిల్లా ముంపాకను లావేరు మండల కేంద్రంగా మార్చాలని కూడా వినతులు వచ్చాయి. ఇటు కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాల సరిహద్దుల మార్పులు, పేర్ల మార్పులపై ఒక మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 29, 30 తేదీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటించనుంది. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో చర్చించి ప్రజల నుండి వినతులు స్వీకరించనుంది. సెప్టెంబర్ 15న ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. మంత్రివర్గ ఉపసంఘం రెండు బృందాలుగా ఏర్పడి 13 ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో పర్యటిస్తుంది.



# నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే..

ధనుష్‌తో తనకు ఎలాంటి ప్రేమ సంబంధం లేదని నటి మృణాల్ ఠాకూర్ స్పష్టం చేసింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడేనని, ఈ రూమర్స్ గురించి తెలుసునని కానీ పట్టించుకోలేదని తెలిపింది. 'సన్నాఫ్ సర్దార్ 2' ఈవెంట్‌కు ధనుష్ అజయ్ దేవగణ్ కోసమే వచ్చాడని, వారిద్దరూ మంచి ఫ్రెండ్స్ అని చెప్పింది. ఇద్దరం కలిసి కనిపించామన్న కారణంతో ఏదో ఉందని ఊహించుకోవద్దని స్పష్టం చేసింది. దీంతో ఇద్దరి మధ్య రిలేషన్ రూమర్స్‌కు చెక్ పడినట్లైంది.

ధనుష్‌తో మృణాల్ ఠాకూర్ ప్రేమాయణం.. కొద్దిరోజులుగా వైరల్ అవుతోన్న వార్త ఇది. ఈ జంట ఇటీవల పార్టీల్లో కలిసి కనిపిస్తుండటంత, మృణాల్ బర్త్‌డే పార్టీలో ధనుష్ సందడి చేయడంతో కోలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు వీరి గురించి ఏవేవో వార్తలొస్తున్నారు. సాధారణంగా హీరో హీరోయిన్లు తమతో కలిసి నటించిన వాళ్లతో కాస్త క్లోజ్‌గా కనిపిస్తుండటం సహజమే. కానీ ధనుష్, మృణాల్ ఇప్పటివరకు ఒక్క సినిమాలో కూడా కలిసి నటించకపోయినా ఇంత క్లోజ్‌గా ఉండటం అనుమానాలకు తావిస్తోంది. రజినీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలికిన ధనుష్.. కొంతకాలంగా సింగిల్‌గా ఉంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నటి మీనాని ఆయన రెండో వివాహం చేసుకోబోతున్నారంటూ వార్తలొచ్చినా అవన్నీ ఫేక్ అని తేలిపోయింది. తాజాగా ఆయన మృణాల్‌తో క్లోజ్‌గా ఉండటంతో డేటింగ్ వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ ప్రచారంపై మృణాల్ ఠాకూర్ స్పందించింది. ధనుష్‌తో తనకెలాంటి సంబంధం లేదని, ఆయన జస్ట్ ఫ్రెండ్ మాత్రమేనని చెప్పుకొచ్చింది. 'ధనుష్ నాకు స్నేహితుడు మాత్రమే. అంతకుమించి మా మధ్య ఎలాంటి సంబంధం లేదు. ఈ రూమర్స్ గురించి నాకు ముందే తెలుసినా నేను పట్టించుకోలేదు. 'సన్నాఫ్ సర్దార్ 2' ఈవెంట్ కు ధనుష్ వచ్చింది నాకోసం కాదు.. అజయ్ దేవగణ్ కోసం. ధనుష్ హిందీ చిత్రాల్లోనూ నటించడంతో బాలీవుడ్ స్టార్లతో ఆయనకు ఫ్రెండ్‌షిప్ ఉంది. అందుకే అజయ్ దేవ్‌గణ్ ఆహ్వానం మేరకు ధనుష్ వచ్చారు. అక్కడ ఎదురుగా ఉన్నందువల్లనే నేను ఆయన్ని పలకరించాను. అంతమాత్రాన మా ఇద్దరికి సంబంధం అంటగట్టడం చాలా దారుణం. మా మధ్య అలాంటి రిలేషన్ ఏదీ లేదు. దయచేసి రూమర్స్ క్రియేట్ చేయకండి' అని చెప్పుకొచ్చింది మృణాల్. ఈ బ్యూటీ స్టేట్‌మెంట్‌తో డేటింగ్ రూమర్స్‌కి ఇకపైనా చెక్ పడుతుందో లేదో చూడాలి. ఇటీవల మృణాల్ ఠాకూర్ పుట్టినరోజు వేడుకల్లోనూ ధనుష్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ కనిపించాడు. ఆమెతో సన్నిహితంగా మెలగడం, చేతులు పట్టుకోవడం.. ఇద్దరూ లవర్స్‌లా కనిపించడంతో వీరిద్దరి మధ్య డేటింగ్ వార్తలకు ఆజ్యం పోసినట్లయింది. అంతేకాకుండా అసలు తనకు సంబంధమే లేని పార్టీకి ధనుష్ కోసం మృణాల్ వెళ్లినట్లు బాలీవుడ్ కోడై కూస్తోంది. దీంతో వీరి మధ్య ప్రేమాయణం కొనసాగుతోందని, త్వరలోనే దీనిపై ఎవరో ఒకరు ఓపెన్ కావొచ్చని అంతా అనుకున్నారు. అయితే ఈ రూమర్స్‌ని మృణాల్ ముందు పెద్దగా పట్టించుకోలేదట. దీంతో సోషల్‌మీడియాలో మరింత మసాలా యాడ్ చేసి వార్తలు వైరల్ చేస్తుండటంతో ఆమెకు స్పందిచక తప్పలేదు. ధనుష్‌తో తనకున్నది కేవలం స్నేహం మాత్రమేనని ఆమె చెప్పడంతో ఈ ప్రచారానికి ఇక తెరపడినట్లేనని అనుకోవచ్చు. దీనిపై ధనుష్ కూడా స్పందించాలని నెటిజన్లు కోరుతున్నారు.

# పేరు మార్చుకున్న విశ్వక్ సేన్..



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్‌సేన్ అసలు పేరు దినేష్ నాయుడు. కానీ సినీ ప్రపంచంలో అందరికీ విశ్వక్‌సేన్‌గానే సుపరిచితం. తాజాగా ఆయన పేరు మార్పుపై చర్చ మొదలైంది. ఇంతకాలం వికీపీడియాలో 'విశ్వక్‌సేన్'గా ఉన్న పేరు, ఇప్పుడు 'విశ్వక్‌సేన్ నాయుడు'గా మారింది. దీన్ని గమనించిన నెటిజన్లు, దినేష్ నాయుడు తన పేరును అధికారికంగా విశ్వక్‌సేన్ నాయుడుగా మార్చుకున్నాడని కామెంట్ చేస్తున్నారు. ఇటీవల ఆయనకు హిట్ పడకపోవడంతో, లక్ కోసం సెంటిమెంట్‌గా ఈ మార్పు చేసి ఉండవచ్చని ఊహిస్తున్నారు. సినీ ఇండస్ట్రీలో అన్ని రంగాల్లో ప్రతిభ చూపించేవాళ్లు అరుదుగా ఉంటారు. అలాంటివారిలో ఒకడు విశ్వక్ సేన్.

హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన విశ్వక్‌సేన్ 2017లో 'వెళ్లిపోమాకే' చిత్రం ద్వారా హీరోగా ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు. ఫస్ట్ మూవీతోనే సైమా అవార్డు అందుకున్నాడు. 'ఈ నగరానికి ఏమైంది' మూవీతో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. దాని తర్వాత 'ఫలక్‌నుమా దాస్'తో హీరోగానే కాకుండా డైరెక్టర్, రైటర్, కో ప్రొడ్యూసర్‌గానూ మారాడు. హిట్, పాగల్, అశోకవనంలో అర్జున కళ్యాణం, ఓరి దేవుడా, దాస్ కా ధమ్కీ, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ, లైలా చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరిస్తూ వస్తున్నాడు.

విశ్వక్‌సేన్ అసలు పేరు దినేష్ నాయుడు . అయితే అందరికీ మాత్రం విశ్వక్‌సేన్‌గా మాత్రమే తెలుసు. తాజాగా తను పేరు మార్చుకున్నట్లుగా తెలుస్తోంది. ఎందుకంటే ఇన్నాళ్లూ వికీపీడియాలో విశ్వక్‌సేన్ అని పేరు కనిపించేది. తాజాగా విశ్వక్‌సేన్ నాయుడు అని కనిపిస్తోంది. దీన్ని గమనించిన నెటిజన్లు దినేష్ నాయడు పేరును విశ్వక్‌సేన్ నాయుడుగా మార్చుకున్నాడని కామెంట్లు పెడుతున్నారు. విశ్వక్‌సేన్‌కి ఇటీవల పెద్దగా ఏదీ కలిసిరావడం లేదు. తను హిట్ అందుకుని చాలా రోజులే అయింది. దీంతో లక్ కలిసి వచ్చేందుకు సెంటిమెంటుగా పేరు మార్చుకుని ఉండొచ్చని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# రెమ్యూనరేషన్‌తో కొనలేమన్న గురూజీ





ఆర్.నారాయణమూర్తి .. ఈ పేరు వింటే చాలు విప్లవ భావాలు కలిగిన ఉత్తేజం ఉరకలెత్తుతుంది. ఎన్టీఆర్ కాలంలో జూనియర్ ఆర్టిస్టుగా ప్రయాణం ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారి అక్కడి నుంచి హీరోగా, నిర్మాతగా ఎన్నో మంచి చిత్రాలు అందించారు. స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై ఇప్పటివరకు 30కి పైగా చిత్రాలు తెరకెక్కించారు. అందులో అడవి బిడ్డలు, ఎర్ర సముద్రం, ఎర్ర సైన్యం. చీమలదండు, వీర తెలంగాణ, పీపుల్స్ వార్, నిర్భయ భారతం వంటి చిత్రాలు ఆయనకు ఎంతో పేరు తీసుకొచ్చాయి. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ సినిమాలు తీసే ఆయన్ని 'పీపుల్స్ స్టార్' అని పిలుస్తారు. తాజాగా ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'యూనివర్సిటీ పేపర్ లీక్' చిత్రం ఆగస్టు 22 న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. ప్రముఖ సినీ రచయిత, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్. నారాయణమూర్తి గురించి త్రివిక్రమ్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

'సినీ పరిశ్రమలో రెమ్యునరేషన్‌తో ఆర్.నారాయణమూర్తిని ఎవరూ కొనలేరు. ఇండస్ట్రీలో ఆయన ప్రయాణం సుదీర్ఘమైనది. ఆయన వన్ మ్యాన్ ఆర్మీ. తన సినిమాల్లో రాజు ఆయనే, సైనికుడూ ఆయనే. కథాలోచన నుంచి సినిమాని ప్రేక్షకుడి వద్దకు తీసుకెళ్లే వరకూ ఆయనొక్కరే ప్రయత్నిస్తారు. ప్రజలకు ఏదొక ప్రయోజనం చేరాలి అన్న ఉద్దేశంతోనే సినిమాలు చేస్తారు. అణచివేతని ధైర్యంగా ఎదుర్కొనే వ్యక్తి. 'యూనివర్సిటీ పేపర్ లీక్' సినిమా చూస్తుంటే వేరే ప్రపంచంలో ఉన్నామా అనిపిస్తోంది. ఈ మూవీ కోసం ఆయన చాలా నిజాయతీగా కష్టపడ్డారు. ఆయన శ్రమకు తగిన ప్రతిఫలం కచ్చితంగా దక్కుతుంది. సినీ ఇండస్ట్రీలో రాజీపడకుండా ఎవరూ బతకలేరు. నేను కూడా చాలాసార్లు రాజీపడ్డా. కానీ ఆర్.నారాయణమూర్తి మాత్రం అస్సలు రాజీపడరు. నా సినిమాలో ఓ పాత్రకు నారాయణమూర్తిని తీసుకోవాలనుకున్నాను. కానీ రెమ్యునరేషన్‌తో ఆయన్ని కొనలేమని అర్థమైంది. ఆయనొక శక్తి' అని త్రివిక్రమ్ కొనియాడారు.

అంతకుముందు ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ.. నాకు, త్రివిక్రమ్‌కి మధ్య ఎలాంటి ఆబ్లిగేషన్స్ లేవు. నా పట్ల, సినిమాల పట్ల ఆయనకు అభిమానం ఉంది. అందుకే 'యూనివర్శిటీ' సినిమా చూసి దాన్ని ప్రేక్షకులకు చేరువయ్యేలా చేయాలని కోరిన వెంటనే సరేనన్నారు. నా ఆహ్వానాన్ని మన్నించి సినిమా చూడటానికి వచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా' అన్నారు. స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని చాలామంది సినీ ప్రముఖులకు చూపించగా అందరూ అద్భుతంగా ఉందంటున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ లాంటివారు దీనికి మంచి రివ్యూ ఇవ్వడంతో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఆగస్టు 22న థియేటర్లలోకి వచ్చే ఈ చిత్రం ఆర్.నారాయణమూర్తికి విజయాన్ని అందిస్తుందా? లేదా? అన్నది చూడాలి.

# ఎమ్మెల్యే వాహనంలో నిర్మాత నాగవంశీ..



టాలీవుడ్ నిర్మాత నాగవంశీ తరచుగా ఏదో ఒక విషయంలో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంటారు. ఆయన ఇంటర్వ్యూలు, ప్రెస్ మీట్‌లు, ఈవెంట్ స్పీచ్‌లు ఇలా ఎప్పుడు కనిపించినా సోషల్ మీడియాలో వైరల్ అవుతారు. తాజాగా నాగవంశీకి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో తిరుగుతుంది. ఇందులో ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్న ఓ వాహనంలో నాగవంశీ ఉన్నారు. ఈ వీడియోని ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రోల్ అవుతుంది. దీనిపై పూర్తి వివరాలు ఇదిగో.

హీరోయిన్ నిధి అగర్వాల్ ఈ మధ్య ఓ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలో ఒక షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి నిధి వెళ్లింది. అయితే అక్కడికి ఆమె ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనంలో రావడం వివాదానికి దారి తీసింది. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో వైసీపీ సహా నెటిజన్లు చాలా మంది ఈ వీడియోని తప్పుపడుతూ ట్రోల్ చేశారు. ఇది మరువకముందే ఇలాంటి వీడియోనే మరొకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

నిర్మాత నాగవంశీ 'ఎమ్మెల్యే' స్టిక్కర్ వాహనంలో ప్రయాణిస్తున్న వీడియో ఒకటి వైరల్ అవుతుంది. ఆయన సదరు కారులో కూర్చొని ఎవరితోనే మాట్లాడుతున్నారు. ఇక ఈ వాహనం నంబర్ ప్లేట్ చూస్తే TG09F 1111' అని ఉంది. నిధి అగర్వాల్ ఘటన మరవకముందే ఇలా ఈ వీడియో కూడా రావడంతో వైసీపీ అభిమానులు, నేతలు సోషల్ మీడియా లో ఏకేస్తున్నారు. అయితే నాగవంశీ ఎక్కిన ఈ వాహనం ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి చెందిన కారుగా సమాచారం.

# తొమ్మిదో రోజుకు చేరుకున్న టాలీవుడ్ బంద్..



టాలీవుడ్‌లో షూటింగ్స్ బంద్ తొమ్మిదో రోజుకు చేరుకుంది. నిన్న తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సమక్షంలో నిర్మాతలు, ఫెడరేషన్ నాయకులతో విడివిడిగా చర్చించారు. ఈ సందర్భంగా శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈరోజు ఫిల్మ్ ఛాంబర్‌లో జరగబోయే సమావేశంలో అంతిమ నిర్ణయం వచ్చే అవకాశం ఉంది. ఫెడరేషన్ 30% వేతనాల పెంపు డిమాండ్ చేస్తుండగా, నిర్మాతలు నాలుగు షరతులు పెట్టారు.

అసలే ఫ్లాపులు, డిజాస్టర్లతో తీవ్రంగా నష్టాల్లో ఉన్న తెలుగు సినీ పరిశ్రమని కార్మికుల బంద్ మరింత ఆందోళన కలిగిస్తోంది. కార్మికులకు 30శాతం వేతనాలు పెంచాలన్న డిమాండ్ మేరకు సినీ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుతో గత సోమవారం నుంచి టాలీవుడ్‌లో బంద్ చేపట్టిన సంగతి తెలిసిందే. నేటితో ఆ బంద్ తొమ్మిదో రోజుకు చేరుకోగా కార్మికులు తమ ఆందోళనని మరింత ఉధృతం చేశారు. ఇప్పటివరకు పలుమార్లు చర్చలు జరిపినా అవన్నీ విఫలం కావడంతో ఈ సమస్య ఎంతటి పరిణామానాలకు దారితీస్తుందోనని అందరూ ఆందోళన పడుతున్నారు. ఇటు వర్కర్స్ ఫెడరేషన్, అటు ఫిల్మ్ ఛాంబర్ మొండిగా వ్యవహరిస్తుండటంతో సమస్య ఎప్పటికి పరిష్కారమవుతుందో తెలియడం లేదు.

ఈ వివాదంపై తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ... సోమవారం సచివాలయంతో సినీ నిర్మాతలు, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. సినీ నిర్మాతలు దిల్‌రాజు, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, సుప్రియ, జెమినీ కిరణ్, టి.ప్రసన్నకుమార్ తదితరులు మంత్రితో సమావేశమై ఇండస్ట్రీలో నెలకొన్న తాజా పరిణామాల్ని వివరించారు. అనంతరం మంత్రిని కలిసిన కార్మిక సంఘాల నేతలు తమ సమస్యల గురించి ఆయనకు చెప్పుకుని న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి స్పందిస్తూ... నిర్మాతలు, కార్మికులు పట్టువిడుపులతో ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. సినీ కార్మికులు సమ్మెకు దిగడం సరికాదని, షూటింగుల్లో పాల్గొంటూనే సమస్యల పరిష్కరించుకోవాలన్నారు.

# మనుషులు ఇంత క్రూరంగా ఉంటారా?



సినీ కెరీర్‌లో వరుస విజయాలు సాధిస్తున్నస్టార్ హీరోయిన్ రష్మిక మందానా వ్యక్తిగతంగా సోషల్ మీడియా ట్రోలింగ్ కారణంగా కష్టాలు ఎదుర్కొంటోందని తెలిపింది. తన ఎదుగుదలను అడ్డుకునేందుకు కొందరు డబ్బులిచ్చి మరీ తనపై ట్రోలింగ్ చేయిస్తున్నారని ఆరోపించింది. తాజా వ్యాఖ్యలతో రష్మికకు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.

వరుస బ్లాక్‌బస్టర్లతో పాన్ ఇండియా హీరోయిన్‌గా దూసుకుపోతోంది కన్నడ బ్యూటీ రష్మిక మందానా . నేషనల్ క్రష్‌గా కుర్రాళ్ల మనసులు దోచిన ఈ చిన్నది ఇప్పుడు ఏ సినిమా చేసినా హిట్టే అన్నట్లుగా హవా సాగిస్తోంది. 2016లో 'కిరిక్ పార్టీ' అనే కన్నడ చిత్రం ద్వారా హీరోయిన్‌గా మారిన రష్మిక.. 2018లో 'ఛలో' మూవీతో టాలీవుడ్ లో అరంగ్రేటం చేసింది. అదే ఏడాది 'గీత గోవిందం'తో ఆమె మంచి బ్రేక్ వచ్చింది. అక్కడ నుంచి వెనుదిరిగి చూసుకోకుండా టాలీవుడ్ నుంచి కోలీవుడ్ మీదుగా బాలీవుడ్ వరకు తన సత్తా చూపిస్తోంది. యానిమల్, పుష్ప 2, ఛావా చిత్రాలు బ్లాక్‌బస్టర్ సాధించడంతో ఆమె రేంజ్ తారాస్థాయికి చేరింది. ఇటీవలే 'కుబేర'తో మంచి హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్లో 'గర్ల్‌ఫ్రెండ్', హను రాఘవపూడి శిష్యుడు రవీంద్ర పుల్లె డైరెక్షన్లో లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా', విజయ్ దేవర కొండ సరసన మరో చిత్రంలోనూ నటిస్తోంది.

అయితే కెరీర్‌లో అద్భుతమైన విజయాలు అందుకుంటూ ప్రస్తుతం చేతి నిండా సినిమాలున్నా రష్మిక మాత్రం గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఆమె ఈవెంట్లు, ఇంటర్వ్యూల్లో ఏం మాట్లాడినా క్షణాల్లో ట్రోలింగ్ మొదలైపోతోంది. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లుగా కొందరు రష్మిక ఏం మాట్లాడినా అందులో తప్పులు వెతుకుతూ దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ముఖ్యంగా ఆమె సొంత రాష్ట్రమైన కర్ణాటక నుంచే ఎక్కువగా ట్రోలింగ్ ఎదుర్కొంటూ ఉంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. కొడవ కమ్యూనిటీ నుంచి వచ్చిన తొలి నటిని తానేనని చెప్పుకోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీంతో సొంత వర్గం నుంచి ఆమె ట్రోలింగ్ ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇదే కాదు రష్మిక ఏది మాట్లాడినా, ఏం చేసినా కొందరు వెతికి మరీ ఏదొక తప్పు పట్టుకుని ఏకిపారేస్తున్నారు.

ఎంత కంట్రోల్‌లో ఉందామన్నా ట్రోలింగ్ తన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. 'నేనూ అందరిలాంటి అమ్మాయినే. నాకూ భావోద్వేగాలు ఉంటాయి. కానీ వాటిని బయట ప్రదర్శించడం నాకు ఇష్టం ఉండదు. అందుకే చాలామంది నాకు పొగరు అనుకుంటారు. కొందరు డబ్బులిచ్చి మరీ నాపై ట్రోలింగ్ చేయిస్తున్నారు. నాపై ప్రేమ చూపించకపోయినా ఫర్వాలేదు కానీ వ్యతిరేక ప్రచారం చేయొద్దని వేడుకుంటున్నా. మనం ఎంత ఎదిగితే సమాజం అంతగా ట్రోల్ చేస్తుంటుంది. దాన్ని తట్టుకుని ముందుకెళ్లగలగాలి. అందుకే నేను ట్రోలింగ్‌ని పట్టించుకోను' అని చెప్పుకొచ్చింది రష్మిక. ఆమె కామెంట్స్ వైరల్ అవుతుండటంతో నెటిజన్లు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. ఎవరైనా ఎదుగుతుంటే వెనక్కి లాగేయడం సమాజంలో సర్వసాధారణమని, అవన్నీ పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని రష్మికకి సూచిస్తున్నారు. ఇంతకీ డబ్బులిచ్చి మరీ రష్మికపై ట్రోలింగ్ చేయిస్తున్నది ఎవరా? అని నెటిజన్లు ఆరా తీస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,